





# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు







సంపుటి : 11 సంచిక : 322 పేజీలు :12 సంపాదకులు : గంట్యాడ అప్పారావు ప్రచురణ : ఒంగోలు ఆదివారం 27 జూలై 2025 వెల : 5/-రూ॥

VOLUME :11 ISSUE : 322 PAGES :12 EDITOR : GANTYADA APPARAO PUBLISHED :ONGOLE SUN 27 JULY 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Ongole, Kakinada, Visakhapatnam, Circulated by Srikakulam, Vizianagaram, Eluru, Vijayawada, Guntur, Nelloru, Chittur, YSR Kadapa, Kurnool, Anantapur


# టార్గెట్ బ్రాండ్ ఏపీ!



- పెట్టుబడులే లక్ష్యంగా సింగపూర్ పర్యటన
- నిన్న రాత్రికి చంద్రబాబు బృందం పయనం
- ప్రవాస భారతీయులతో భేటీ కానున్న సీఎం

ఏపీ సీఎం చంద్రబాబు సింగపూర్ పర్యటనకు సిద్ధమవు తున్నారు. రాష్ట్రానికి పెట్టుబడులను సాధించడమే లక్ష్యంగా సీఎం ఈ పర్యటనకు వెళుతున్నారు. ఈ మేరకు నిన్న సచి వాలయంలో ఆయన అధికారులతో తన సింగపూర్ పర్యటన గురించి సమీక్షించారు. ఐదు రోజుల పాటు ఆయన సింగపూర్ లో పర్యటిస్తారు. అక్కడ ఇన్ఫ్రా ప్రాజెక్టులు, లాజిస్టిక్ కేంద్రాలను సీ చంద్రబాబు సందర్శించ నున్నారు. ఆయా సంస్థల యజమానులతో భేటీ అవ్వడం ద్వారా ఏపీకి భారీగా పెట్టుబడులు తీసుకురావచ్చని భావిస్తున్నారు. సింగపూర్ లోని ప్రవాస భారతీయులను సైతం సీఎం కలిసే అవకాశం ఉంది. ఏపీ అభివృద్ధి కోసం ముందుకు రావాలని వారిని సీఎం కోరే అవకాశం ఉంది. రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి సింగపూర్ ప్రభుత్వంతో సత్సంబం ధాలను పునరుద్ధరించడమే తన సింగపూర్పర్యటన లక్ష్యమని మొన్న సీఎం చంద్రబాబు కేబినెట్ సమావేశంలో మంత్రులకు స్పష్టం చేశారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రంలో పెట్టుబడులను, మౌలిక సౌకర్యాల అభివృద్ధిని ప్రోత్సహించే కీలక ఒప్పందాలను కుదుర్చుకోవాలని ఆయన భావిస్తున్నారు. మళ్లీ ముఖ్య మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం అధికార హెూదాలో చంద్రబాబు తొలిసారి సింగపూర్ వెళుతున్నారు. చంద్రబాబు వెంట మంత్రులు పి.నారాయణ, నారా లోకేశ్, టి.జి. భరత్, ఏపీ ఎన్నార్టీ చైర్మన్ వేమూరి రవికుమార్ బృందం సింగపూర్వో ళ్లనున్నారు.

### గత టీడీపీ ప్రభుత్వంలో సత్సంబంధాలు

విభజిత ఆంధ్రప్రదేశ్ తొలినాళ్లలో ఏపీకి సింగపూర్ తో సత్సంబంధాలు ఉన్నాయి. చంద్రబాబు గత పాలనలో అమరా వతి నగర నిర్మాణంలో సింగపూర్ సంస్థలు కీలక పాత్ర పోషించాయి. ముఖ్యంగా అమరావతి నిర్మాణాలకు డిజైన్లు అక్కడే రూపొందించారు. సింగపూర్లోని అధునాతన టెక్నాలజీ, స్మార్ట్ సిటీ సాంకేతికతను రాష్ట్రంలో అమలు చేయడానికి అప్పట్లో చంద్రబాబు కృషి చేశారు. తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం అమరావతి రాజధానిని నిర్లక్ష్యం చేసింది. మూడు రాజధానుల పేరుతో అమరావ తిలో నిర్మాణాలను పట్టిం లేదు. దీంతో సింగపూర్ ధులు సైతం మిన్నకుం డిపోయారు. ఈ పర్యటన ద్వారా సింగపూర్తో సత్సంబం దాలను పునర్నిర్మించా లని చంద్రబాబు భావిస్తు న్నారు. ఈ పర్యటన విజ యవంతమైతే రాష్ట్రంలో పరిశ్రమల స్థాపన, మౌలిక సౌకర్యాల విస్తరణ సాధ్య చుకో ప్రతిని మవుతుందని ఆయన భావిస్తు న్నారు.

### రేపు సింగపూర్లో తొలి సమావేశం

నిన్న రాత్రి 11 గంటలకు హైదరాబాద్ నుంచి బయలుదేరి ఇవాళ ఉదయం 6 గంటలకు సింగపూర్ కు సీఎం బృందం చేరుకుం టుంది. మొదటి రోజు సింగపూర్ లో తెలుగు డయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా కార్యక్రమంలో సీఎం పాల్గొంటారు. సింగపూర్ తో పాటు మలేషియా,

ఇండోనే షియా, ఫిలిప్పీన్స్, థాయ్ లాండ్ సహా పలు దేశాల తెలుగు పారిశ్రామిక వేత్తలు, వివిధ కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు, ఉద్యోగులు హాజరవుతారు. ఏపీ ఎన్ఆర్టీ ఆధ్వర్యంలో జరిగే సమావేశానికి 1500 మంది ప్రతినిధులు రానున్నారు. సింగపూర్ లోని వన్ వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో సదస్సుకు ఏర్పాట్లు చేశారు. నిరుద్యోగ యువతకు ఇండియాలోనే కాకుండా వివిధ దేశాల్లో ఉద్యోగ అవకాశాలు, కల్పించడంపై చర్చిస్తారు. విదేశాల్లో ఉన్న తెలుగు వారిని ఏపీ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరనున్నారు. స్పోర్ట్స్, పోర్ట్స్ సహా వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను సీఎం బృందం సందర్శించను న్నారు

## సింగపూర్ పర్యటన వేళ సీఎం
# చంద్రబాబు కీలక ప్రకటన

సింగపూర్ పర్యటనపై ఏపీ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు. రాష్ట్ర అభివృద్ధిలో విశ్వసనీయ భాగస్వామి సింగపూర్ అని పేర్కొన్నారు. ఆదివారం సింగపూర్ మంత్రులు, పారిశ్రామికవేత్తలతో భేటీ కానున్నారు. సహకారం, సహవికాసం, శాశ్వత భాగస్వామ్యమే ఎజెండాగా ఈ పర్యటన సాగనుందని తెలిపారు. అంతర్జాతీయ వేదికపై APకి గుర్తింపు తెస్తామని చంద్రబాబు ప్రకటించారు. ఇదిలా ఉంటే.. సింగపూర్ పర్యటనలో భాగంగా పెట్టుబడులను ఆకర్షించేందుకు పలువురు వ్యాపారవేత్తలు,

వివరాలు 2లో..




## గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు
# ప్రమాణ స్వీకారం

పెన్ పవర్ డెస్క్:గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ఈ రోజు ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. గోవా ముఖ్యమంత్రి ప్రమోద్ సావంత్, మంత్రి వర్గ సభ్యుల సమక్షంలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే ఆయనతో ప్రమాణం చేయించారు. ఉదయం 11.30 గంటలకు రాజ్‌భవన్ బంగ్లా దర్బార్ హాల్‌లో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అశోక్ గజపతిరాజు కుటుంబ సభ్యులతో పాటు కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు, పలువురు ఎంపీలు, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, మంత్రులు నారా లోకేశ్, సంధ్యారాణి, కొండపల్లి శ్రీనివాస్‌తో పాటు పలువురు టీడీపీ నేతలు హాజరయ్యారు.



## 'త్వరలో భూ సమస్యలు పరిష్కరిస్తాం'..
### మంత్రి అనగాని కీలక వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్: మొగల్తూరు మండల పరిధి కాళీపట్నం భూ సమస్యల పరిశీలన చేసి త్వరలోనే పరిష్కరిస్తామని రాష్ట్ర రెవెన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. ఈ క్రమంలో (శనివారం) నరసాపురం సబ్ కలెక్టర్ కార్యాలయంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అధ్యక్షతన కాళీపట్నం జమిందారి భూముల శాశ్వత హక్కు పట్టాలు,

వివరాలు 2లో..

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు

- సీఎం రమేశ్ కు రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారన్న కేటీఆర్!
- రేవంత్ పై బురద చల్లడం కోసం తనపై ఆరోపణలు చేస్తున్నారన్న సీఎం రమేశ్
- కేటీఆర్ ఆరోపణలపై బహిరంగ చర్చకు సిద్ధమని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ కు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీలో రూ.1,660 కోట్ల రోడ్డు పనులు ఇచ్చారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించడం తెలిసిందే. దీనిపై సీఎం రమేశ్ తీవ్రంగా స్పందించారు. తెలంగాణలో తనకు సీఎం రేవంత్ రెడ్డి భారీ నామినేషన్ వర్క్ ఇచ్చారంటూ కేటీఆర్ మాట్లాడుతున్న దాంట్లో నిజం లేదని సీఎం రమేశ్ స్పష్టం చేశారు. తనపై చేస్తున్న అసత్య ఆరోపణల పట్ల బహిరంగ చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డిపై బురద చల్లడం కోసం తనపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయన్న భయం కేటీఆర్ లో కనిపిస్తోందని అన్నారు. ఏపీలో జగన్ కు ఇంటి పోరు ఉన్నట్టే, కేటీఆర్ కు కూడా ఇంటి సమస్య ఉన్నట్టుందని సీఎం రమేశ్ వ్యాఖ్యానించారు. నాడు కవిత జైల్లో

వివరాలు 2లో..

## క్వాష్ పిటిషన్ వేశా.. విచారణకు రాలేను
### మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్



పెన్ పవర్ డెస్క్: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి పై చేసిన వ్యాఖ్యల కేసులో మాజీ మంత్రి అనిల్ కుమార్ విచారణకు గైర్హాజరయ్యారు. ఈ కేసుకు సంబంధించి విచారణకు రావాలని ఇటీవల పోలీసులు.. ఆయన ఇంటికి నోటీసులు అంటించారు. ఇందులో భాగంగా శనివారం విచారణ చేయాల్సి ఉంది. అయితే ఈ విచారణకు ఆయన హాజరుకాలేదు. ఈ కేసులో తాను కోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశానని, విచారణకు రాలేనని అనిల్ కుమార్ యాదవ్ తెలిపారు. ఇక ఇదే కేసులో మాజీ ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి నెల్లూరు డీఎస్పీ కార్యాలయంలో జరిగిన

వివరాలు 2లో..

# అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

- 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే
- ఈ సర్వేలో అత్యంత విశ్వసనీయ నేతగా మోదీకి అగ్రస్థానం
- మోదీకి దాదాపు 75 శాతం మంది మద్దతు
- ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ కు రెండో స్థానం



పెన్ పవర్ డెస్క్: ప్రధాని నరేంద్ర మోదీకి మరో అరుదైన గుర్తింపు లభించింది. ప్రపంచంలోనే అత్యంత విశ్వసనీయ నేతగా ఆయన నిలిచారు. 'మార్నింగ్ కన్సల్ట్' సంస్థ గ్లోబల్ లీడర్ సర్వే నిర్వహించింది. ఈ సర్వేలో భారతీయులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా మిలియన్ల మంది విశ్వసించే నేతగా ప్రధాని మోదీ మొదటిస్థానంలో నిలిచారు. దాదాపు 75 శాతం మంది మద్దతుతో అత్యంత విశ్వసనీయత కలిగిన నాయకుడిగా మోదీ ప్రపంచ జాబితాలో అగ్రస్థానంలో నిలిచారు. ఈ విషయాన్ని బీజేపీ నేత అమిత్ మాలవీయ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా వెల్లడిస్తూ హర్షం వ్యక్తం చేశారు. "కోట్లకు పైగా భారతీయులచే ప్రేమించబడ్డ,

వివరాలు 2లో..

# భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

- ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద నీటితో క్రమంగా పెరుగుతున్న నీటిమట్టం
- నీటి మట్టం పెరగడంతో స్నాన ఘట్టాల వద్ద వరద నీటిలో మునిగిన మెట్లు
- వరద ప్రవాహంతో నీటిమట్టం ఇంకా పెరుగుతుందంటున్న అధికారులు



తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. ఎగువ ప్రాంతాల నుంచి వరద నీరు భారీగా వచ్చి చేరుతుండటంతో భద్రాచలం వద్ద గోదావరి నది నీటిమట్టం క్రమంగా పెరుగుతోంది. శనివారం ఉదయం ఏడు గంటల సమయానికి గోదావరి

వివరాలు 2లో..

# ఐటీ పార్కు హైదరాబాద్, బెంగళూరు వెళుతోంటే మీకేం పట్టడం లేదు!

- నిర్వహణ లోపం వల్ల హింజేవాడిలోని ఐటీ పార్కు తరలిపోతోందంటూ ఆందోళన
- మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నామని అసహనం
- హింజేవాడిలో 2,800. ఎకరాల్లో రాజీవ్ గాంధీ ఐటీ పార్కు



పెన్ పవర్ డెస్క్:మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ ఆసక్తికర వ్యాఖ్య లు చేశారు. నిర్వహణ లోపం కారణంగా హింజేవాడిలోని ఐటీ పార్కు హైదరాబాద్, బెంగళూ రుకు తరలిపోతోందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శనివారం ఉదయం

వివరాలు 2లో..

# ఆ రోజు జనసేన నుంచి అందుకే బయటికొచ్చాను

- గతంలో జనసేన పార్టీలో చేరిన లక్ష్మీనారాయణ
- పవన్ వైఖరితో నచ్చక బయటికి!
- పవన్ మళ్లీ సినిమాల్లోకి వెళ్లడం తనకు నచ్చలేదని వెల్లడి



పెన్ పవర్ డెస్క్:సీబీఐ మాజీ జేడీ, జై భారత్ నేషనల్ పార్టీ అధినేత వీవీ లక్ష్మీ నారాయణ ఓ పాడ్ కాస్ట్ లో ఆసక్తికర అంశాలు వెల్లడించారు. గతంలో ఉద్యోగ విరమణ చేసిన తర్వాత రాజకీయాల్లోకి ప్రవేశించాలన్న ఉద్దేశంతో జనసేన పార్టీలో చేరారు. 2019 ఎన్నికల్లో విశాఖ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేసి ఓడిపోయారు. ఆ తర్వాత జనసేన నుంచి బయటికి వచ్చి పవన్ కల్యాణ్ పై తీవ్ర విమర్శలు చేశారు.

వివరాలు 2లో..

# గత ప్రభుత్వం ఆ పనులను మధ్యలోనే నిలిపివేసింది



పెన్ పవర్ డెస్క్:ఏపీ మున్సిపల్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ (శనివారం) విజయవాడలో పర్యటించారు. ఈ క్రమంలో పుల్లేటి కట్ట, దర్శిపేట అవుట్ ఫాల్ డ్రెయిన్లు, బెంజ్ సర్కిల్ ఫ్లై ఓవర్ దిగువున వర్షపు నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, ఆటో నగర్ డంపింగ్ యార్డ్‌లను మంత్రి పరిశీలించారు. అవుట్ ఫాల్ డ్రెయిన్లు ప్రవాహానికి ఇబ్బందిగా మారిన అక్రమ కట్టడాలు తొలగించాలని VMC కమిషనర్ కు ఆదేశించారు. ఈ క్రమంలో ఇళ్లు కోల్పోయిన వారికి టిడ్కో ఇళ్లు ఇచ్చేలా ఆదేశాలు

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రెచ్చిపోతే అంతే?

**కౌశిక్ రెడ్డి కోరి వివాదాలను కొని తెచ్చుకుంటున్నాడా? అలాగయితేనే?**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి వివాదాలకు కేరాఫ్ గా మారారు. ఆయన చేసే వ్యాఖ్యలతో ఉద్రిక్త వాతావరణం నెలకొంటుంది. హుజూరాబాద్ నియోజకవర్గంలో తొలిసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా 2023 ఎన్నికల్లో పోటీ చేసిన పాడి కౌశిక్ రెడ్డి ఎన్నికల ప్రచారం నుంచి కాంట్రవర్సీతోనే వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ప్రచారంలోనూ తనకు ఓటు వేయకపోతే కుటుంబంతో సహా ఆత్మహత్య చేసుకుంటానని మరీ ఓటర్లను బెదిరించారని ఆయనపై ఆరోపణలు వినిపించాయి. అయితే ఆయన చివరకు గెలవడంతో ఆ వివాదంతోనే విజయం దక్కించుకున్నాడన్న ముద్ర కూడా పడింది. ఇక పాడి కౌశిక్ రెడ్డి గెలిచినప్పటికీ బీఆర్ఎస్ అధికారంలోకి రాకపోవడంతో ప్రతిపక్షంలో ఉండాల్సి వచ్చింది.

**రెండేళ్ల నుంచి దూకుడుగా...**

గత రెండేళ్ల నుంచి మిగిలిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే కంటే ఒకింత దూకుడుగానే వ్యవహరిస్తున్నారు. సీనియర్ నేతలు సయితం ఒకింత సంయమనం పాటిస్తున్నాపాడి కౌశిక్ రెడ్డి మాత్రం అధినాయకత్వం మెప్పుకోసమో.. మరి వచ్చే ఎన్నికలలో అధికారంలోకి వస్తే మంత్రి పదవి దక్కించుకోవడానికో తెలియదు కానీ ఒకింత స్పీడ్ గానే వ్యవహరిస్తున్నారు. చిన్నా పెద్దా తేడా లేకుండా ఆయన చేసే విమర్శలు ప్రత్యర్థులకు సయితం వెగటు పుట్టించేలా కనిపిస్తున్నాయి. పాడి కౌశిక్ రెడ్డి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు అత్యంత సన్నిహితుడు కావడంతో ఆయన మరింత రెచ్చిపోయి వ్యవహరిస్తున్నారని గులాబీ పార్టీ నేతలే ఆఫ్ ది రికార్డుల్లో అంటున్నారంటే ఏ మేరకు ఆయన కామెంట్స్ ఉన్నాయన్నది అర్థమవుతుంది.

**అనేక కేసులు...**

అనేక సార్లు వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం, పోలీసులపై దురుసుగా వ్యవహరించడంపై కూడా కేసులు నమోదయ్యాయి. తాజాగా పాడి కౌశిక్ రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనే విమర్శలు చేశారు. రేవంత్ ప్రైవేటు హ్యాకర్లతో హీరోయిన్ల ఫోన్లు ట్యాప్ చేయిస్తూ వారిని బ్లాక్‌మెయిల్ కు దిగారంటూ ఆరోపణలు చేశారు. అర్థరాత్రి వేళ అక్కడకు ఎందుకు వెళుతున్నారని రేవంత్ రెడ్డిపై వ్యక్తిగత విమర్శలకు కూడా దిగారు. రాజకీయ విమర్శలు వరకూ ఓకే.. కానీ ఏకంగా ముఖ్యమంత్రిపై ఆరోపణలు చేసేటప్పుడు కూడా పాడి కౌశిక్ రెడ్డి సంయమనం పాటించకపోవడంతో పోలీసులు ఆయనపై కేసు నమోదుచేశారు. రేపో మాపో ఆయనను అరెస్ట్ చేసే అవకాశం కూడా లేకపోలేదు.

**నివాసం వద్ద భారీ భద్రత...**

అయితే బీఆర్ఎస్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి వివాదాస్పద వ్యాఖ్యల నేపథ్యంలో ఆయన నివాసం వద్ద పోలీసులు భారీగా మోహరించారు. ఎన్.ఎస్.యూ.ఐ, కాంగ్రెస్ కార్యకర్తలు ఇంటి ముట్టడికి పిలుపు నివ్వడంతో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కొండాపూర్ లోని కౌశిక్ రెడ్డి నివాసం వద్ద బీఆర్ఎస్ కార్యకర్తలు కూడా చేరుకోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కౌశిక్ రెడ్డిని పోలీసులు అరెస్ట్ చేస్తారంటూ ప్రచారం జరగడంతో బీఆర్ఎస్ కార్యకర్తలు చేరుకోవడం, అటు ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేయడంతో ఎన్.ఎస్.యూ.ఐ కార్యకర్తలు కౌశిక్ రెడ్డి ఇంటి ముట్టడికి బయలుదేరడంతో పోలీసులు అక్కడ భారీగా మోహరించారు. కౌశిక్ రెడ్డి కోరి వివాదాలను కొని తెచ్చుకుని బీఆర్ఎస్ లో తిరుగులేని లీడర్ గా ఎదగాలన్న ప్రయత్నం ఏ మేరకు ఫలిస్తుందో చూడాల్సి ఉంది.

# టార్గెట్ బ్రాండ్ ఏపీ!

- మొదటి పేజీ తరువాయి

పలు సంస్థల ప్రతినిధులతో చంద్రబాబు భేటీ అవుతారు. జూన్ 27వ తేదీ సింగపూర్ తెలుగు దయాస్పోరా ఫ్రం సౌత్ ఈస్ట్ ఏషియా అనే కార్యక్రమానికి చంద్రబాబు హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో సింగపూర్‌తో పాటు పలుదేశాలకు చెందిన తెలుగు పారిశ్రామికవేత్తలు, కంపెనీల ప్రతినిధులు, పెట్టుబడుదారులు హాజరుకానున్నారు. ఈ అనంతరం సింగపూర్‌లోని వన్‌వరల్డ్ ఇంటర్నేషనల్ స్కూలులో %ూ్రా చీ=% ఆధ్వర్యంలో సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో 1500 మంది ప్రతినిధులు పాల్గొంటారు.

## ఐటీ పార్కు హైదరాబాద్, బెంగళూరు వెళుతోంటే మీకేం పట్టడం లేదు!

- మొదటి పేజీ తరువాయి

ఆయన పుణే సమీపంలోని పింప్రీ చించ్వాడ్‌లో పలు ప్రాంతాలను పరిశీలించారు. అక్కడ జరుగుతున్న అభివృద్ధి పనులపై ఆరా తీశారు. అక్రమ నిర్మాణాల గురించి అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక సర్పంచ్ గణేశ్ జంబూల్కర్ అజిత్ పవార్‌తో మాట్లాడారు. ప్రజా సమస్యలపై మీడియా ఎదుటే సర్పంచ్ ప్రశ్నించడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మనల్ని మనమే నాశనం చేసుకుంటున్నామని ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. హింజేవాడి నుంచి ఐటీ పార్క్ బెంగళూరు, హైదరాబాద్‌కు తరలిపోతున్నప్పటికీ మీకు ఏమీ పట్టడంలేదని ఆయన మండిపడ్డారు. మరోవైపు, కెమెరాలను ఆపాలని ఆయన మీడియా ప్రతినిధులతో అన్నారు.

కాగా, మహారాష్ట్రలోని హింజేవాడిలో 2,800 ఎకరాల్లో రాజీవ్ గాంధీ ఐటీ పార్కు ఉంది. అందులో 800 కంపెనీలు తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి.

## గత ప్రభుత్వం ఆ పనులను మధ్యలోనే నిలిపివేసింది

- మొదటి పేజీ తరువాయి

జారీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ.. విజయవాడ సిటీ లో వర్షపు నీరు, మురుగు నీరు బయటకు వెళ్లేలా డ్రైనేజీల నిర్మాణానికి 2014లోనే పనులు ప్రారంభించామని గుర్తు చేశారు. ఆ పనులను గత వైసీపీ ప్రభుత్వం మధ్యలోనే నిలిపివేసిందని అన్నారు. 10 అడుగులు ఉండాల్సిన చోట డ్రెయిన్లు 2 అడుగులు మాత్రమే ఉన్నాయి. నగరంలో చాలా చోట్ల డ్రెయిన్లు ఆక్రమణలకు గురయ్యాయని మంత్రి తెలిపారు. కొందరు కాలువల్లో ప్రహరీ గోడలు నిర్మించారు. అలాంటి చోట్ల వెడల్పు చేయకుంటే విజయవాడ ప్రజలకు ఇబ్బందులు తప్పవు అని మంత్రి హెచ్చరించారు.

ఈ తరుణంలో ఆక్రమణలను మార్కింగ్ చేసి డ్రెయిన్లు వెడల్పు చేయాలని కమిషనర్‌ను మంత్రి నారాయణ ఆదేశించారు. ఆక్రమణలు ఉన్న చోట స్థానిక ప్రజాప్రతినిధులు వారితో మాట్లాడతారు. పేదలను ఇబ్బంది పెట్టాలనేది ప్రభుత్వ ఉద్దేశం కాదని.. ప్రజల ఇబ్బందులు తొలగించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. వీఎంసీ, సీఆర్డీయే నిధులతో విజయవాడలో డ్రైనేజీ వ్యవస్థ మెరుగు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

సెప్టెంబర్ నుంచి పనులు ప్రారంభించి 6 నెలల్లో పూర్తి చేస్తామన్నారు. వచ్చే వర్షాకాలం నాటికి విజయవాడ ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని చర్యలు తీసుకుంటాం. బుడమేరు ఆక్రమణలపై ఇరిగేషన్ శాఖ సాంకేతిక కమిటీ వేసింది. బుడమేరు విషయంలో రెండు రకాల ప్రతిపాదనలున్నాయి. ఇరిగేషన్ అధికారులతో కార్పొరేషన్ అధికారులు సమన్వయం చేసుకుని త్వరలో నిర్ణయం తీసుకుంటారని మంత్రి నారాయణ వెల్లడించారు.

## ఆ రోజు జనసేన నుంచి అందుకే బయటికొచ్చాను

- మొదటి పేజీ తరువాయి

తాజాగా పాడ్ కాస్ట్ లో ఆనాటి పరిణామాలను పంచుకున్నారు. "నేను సినిమా రంగాన్ని వదిలేసి వచ్చాను... మీరు ఉద్యోగం వదిలేసి వచ్చారు... మనం కలిసి పనిచేద్దాం... పూర్తి సమయం రాజకీయాలకే కేటాయిద్దాం అని పవన్ కల్యాణ్ అనేవారు. జీరో బడ్జెట్ పాలిటిక్స్ విధానంతో 2019 ఎన్నికలకు వెళ్లాం. అప్పుడు మాకు ఆరు శాతం ఓట్లు వచ్చాయి. కానీ ఆ తర్వాత ఆయన (పవన్ కల్యాణ్) మళ్లీ సినిమాలు చేయాలని నిర్ణయించారు. రాజకీయ పరిస్థితులు మార్చేందుకు అందరం కలిసి పనిచేద్దామని చెప్పి, ఇప్పుడిలా సినిమాల్లోకి వెళ్లిపోతే పార్టీ సిద్ధాంతాలు బలహీనపడతాయని భావించాను. అందుకే నేను జనసేన పార్టీ నుంచి బయటికి వచ్చేశాను" అని వివరించారు.

## భద్రాచలం వద్ద 32 అడుగులు దాటిన గోదావరి నీటిమట్టం

- మొదటి పేజీ తరువాయి

నీటిమట్టం 32.5 అడుగులకు పైగా నమోదైంది. నీటిమట్టం పెరుగుదల కారణంగా స్నాన ఘట్టాల వద్ద మెట్లు వరద నీటిలో మునిగిపోయాయి. ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న వరద ప్రవాహం కొనసాగితే భద్రాచలం వద్ద నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు. దుమ్ముగూడెం మండలం పరిధిలోని పర్ణశాల వద్ద నార చీరల ప్రదేశానికి వరద నీరు చేరడంతో పర్యాటకులను అనుమతించడం లేదు.

చర్ల మండలంలోని తాలిపేరు జలాశయానికి ఎగువ ప్రాంతం నుంచి భారీగా వరద నీరు వచ్చి చేరుతోంది. భద్రాచలం పట్టణంలోకి స్లూయిజ్‌ల ద్వారా వరద నీరు ప్రవేశించకుండా నిరోధించడానికి అధికారులు మోటార్లను ఏర్పాటు చేశారు.

## 'త్వరలో భూ సమస్యలు పరిష్కరిస్తాం'..

- మొదటి పేజీ తరువాయి

22ఎ భూ సమస్యలు, అన్ సెటిల్డ్ ఎస్టేట్ భూ సమస్యలకు సంబంధించి జరిగిన సమీక్ష సమావేశానికి మంత్రి అనగాని ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాళీపట్నం రెవిన్యూ గ్రామం పరిధిలో ఉన్న జమీందారీ భూములకు సంబంధించి హక్కుల సమస్యలు అధ్యయనం చేసి త్వరలో పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు. ముందుగా భూమికి సంబంధించిన హక్కు పత్రాలు ఉన్న కేసులు పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. ఏ విధమైన పత్రాలు లేని హక్కుదారులకు కూడా పూర్తిస్థాయిలో న్యాయం చేస్తామన్నారు. రాష్ట్రంలో ఇనామ్ ఎస్టేట్ అబాలిషన్ చట్టం కు సంబంధించి 130 సమస్యలు పరిశీలనలో ఉన్నాయని, వాటిని సామరస్యంగా పరిష్కారం చేయడం జరుగుతుందని అన్నారు.

22-ఎ నిషేధిత భూ జాబితాలో పొరపాటుగా భూములు నమోదు అయి ఉంటే వాటిని పరిశీలించి తొలగించడానికి జిల్లా కలెక్టర్ కు అధికారం ఇవ్వడం జరిగిందన్నారు. నరసాపురం గ్రామీణ మండలం లో గతంలో ఇచ్చిన జిరాయితీ భూములు సింగోడియన్ ద్వారా ఇచ్చిన పట్టాదారుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుంది అని మంత్రి తెలిపారు. కాళీపట్నం ఇళ్ల స్థలాలు రిజిస్ట్రేషన్ కూడా చేసేందుకు నిర్ణయం తీసుకుంటామన్నారు. ఈ సమావేశంలో రైతులు లేవనెత్తిన పలు భూ సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని మంత్రి రైతులకు భరోసా ఇచ్చారు. జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కాళీపట్నం జమీందారీ భూములకు సంబంధించి హక్కుల సమస్యలు పరిష్కరించడానికి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజల సూచనలు, సలహాలను తీసుకోవడం జరిగిందని మంత్రికి వివరించారు. కాళీపట్నం రెవెన్యూ గ్రామ పరిధిలో జమీందారీ భూములకు సంబంధించిన హక్కుల సమస్యల గురించి జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మంత్రికి వివరించారు. ఈ సమీక్ష సమావేశంలో ప్రభుత్వ విప్ మరియు నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్, ఏపీఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు, నరసాపురం ఆర్డీవో దాసి రాజు, మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్, పొత్తూరి రామరాజు, మొగల్తూరు తహసీల్దార్ రాజ్ కిషోర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో బీజేపీ, టీడీపీ కలిసి పోటీచేస్తాయని కేటీఆర్ భయపడుతున్నారు

- మొదటి పేజీ తరువాయి

ఉన్నప్పుడు కేటీఆర్ ఢిల్లీలో నా ఇంటికి వచ్చిన సంగతి... కేసులు ఎత్తివేస్తే బీజేపీలో బీఆర్ఎస్ ను విలీనం చేస్తామని చెప్పిన విషయం మర్చిపోయారా? అని ప్రశ్నించారు.

## క్వాష్ పిటిషన్ వేశా.. విచారణకు రాలేను

- మొదటి పేజీ తరువాయి

విచారణకు హాజరయ్యారు. మరో ముగ్గురు వైసీపీ నేతలు హరిప్రసాద్, రాధాకృష్ణ, అనురూపరెడ్డిని సైతం పోలీసులు విచారించారు.

## అత్యంత విశ్వసనీయ నేతగా ప్రధాని మోదీ

- మొదటి పేజీ తరువాయి

ప్రపంచవ్యాప్తంగా లక్షలాది మందిచే గౌరవించబడుతున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మరోసారి మార్నింగ్ కన్సల్ట్ గ్లోబల్ లీడర్ అప్రూవల్ ట్రాకర్‌లో అగ్రస్థానంలో నిలిచారు. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక రేటింగ్ పొందిన, అత్యంత విశ్వసనీయ నాయకుడు. బలమైన నాయకత్వం, ప్రపంచ గౌరవం, భారత్ సురక్షితమైన చేతుల్లో ఉంది" అని ఆయన రాసుకొచ్చారు. ఇక, ఈ జాబితాలో దక్షిణ కొరియాకు చెందిన లీ జే-మ్యుంగ్ 59 శాతం మంది మద్దతుతో రెండో స్థానంలో ఉన్నారు. ఆ తర్వాత అర్జెంటీనా అధ్యక్షుడు జేవియర్ మిలే (57 శాతం), కెనడా ప్రధాని మార్క్ కార్నీ (56 శాతం) తర్వాతి స్థానాల్లో నిలిచారు. కాగా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 44 శాతంతో ఎనిమిదో స్థానంలో ఉన్నారు.

## అశోక్ గజపతిరాజు గారికి శుభాకాంక్షలు: నారా లోకేశ్

### గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ప్రమాణ స్వీకారం

### హాజరైన ఏపీ మంత్రి నారా లోకేశ్



సీనియర్ రాజకీయవేత్త, కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా పదవీ ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ఏపీ విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్, మానవ వనరుల శాఖ మంత్రి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ కూడా హాజరయ్యారు. దీనిపై లోకేశ్ సోషల్ మీడియా ద్వారా స్పందించారు. "నేడు గోవా గవర్నర్ గా పూసపాటి అశోక్ గజపతిరాజు గారి ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యాను. అశోక్ గజపతిరాజు గారిని ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపాను. ఈ కార్యక్రమానికి విచ్చేసిన గోవా సీఎం ప్రమోద్ సావంత్ గారిని కూడా మర్యాదపూర్వకంగా కలిశాను" అంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు.

## ఏపీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఉభయ సభల సంయుక్త కమిటీల ఏర్పాటు...

ఆంధ్రప్రదేశ్ శాసనసభ, శాసనమండలి సంయుక్త కమిటీలను నేడు ప్రకటించారు. 2025-26 గానుఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో కూడిన సంయుక్త కమిటీలను అసెంబ్లీ స్పీకర్ అయ్యన్నపాత్రుడు, శాసనమండలి చైర్మన్ కొయ్యే మోషేను రాజు ప్రకటించారు. సదుపాయాల కమిటీ, వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ, అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ, అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ, అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ, మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ, అనుగత చట్ట నిర్మాణ కమిటీ, వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ, గ్రంథాలయ కమిటీలను ఏర్పాటు చేశారు.

**ఆయా కమిటీలకు చైర్మన్లు/చైర్ పర్సన్లు వీరే...**

1. సదుపాయాల కమిటీ- అయ్యన్నపాత్రుడు
2. వన్యప్రాణులు, పర్యావరణ పరిరక్షణ కమిటీ- అయ్యన్నపాత్రుడు
3. అనసూచిత వర్ణముల సంక్షేమ కమిటీ- కుమార్ రాజా వర్ల
4. అనుసూచిత జాతుల సంక్షేమ కమిటీ- మిరియాల శిరీషా దేవి
5. అల్పసంఖ్యాక వర్గాల సంక్షేమ కమిటీ- మహ్మద్ నజీర్ అహ్మద్
6. మహిళా శిశు సంక్షేమం, వికలాంగులు, మరియు వయోవృద్ధుల సంక్షేమ కమిటీ- గౌరు చరితారెడ్డి
7. అనుగత చట్ట నిర్మాణ కమిటీ- తోట త్రిమూర్తులు
8. వెనుకబడిన వర్గాల సంక్షేమ కమిటీ- బీదా రవిచంద్ర
9. గ్రంథాలయ కమిటీ- పొన్నపురెడ్డి రామసుబ్బారెడ్డి

పెన్ పవర్ ప్రకాశం



# ఉపాధిలో మస్టర్ల మాయాజాలం

## వంద ఇస్తే పనికి రాకపోయినా ఓకే -ఇవ్వకపోతే నిబంధనలు అమల్లోకి

## వలేటివారిపాలెం లో ఉపాధి కూలీలు అవస్థలు

## టెక్నికల్ అసిస్టెంట్ ను బెదిరింపులకు గురి చేసిన ఓ ఫీల్డ్ అసిస్టెంట్

## పెద్ద పెద్ద నాయకులు పేర్లు చెప్పడంతో మౌనం వహిస్తున్న అధికారులు



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 26**

100 ఇస్తే వారానికి 1200. ఇవ్వకపోతే ఇక అంతే సంగతి. నిబంధనలు అమలులోకి వస్తాయి ఇక మీ ఇష్టం. నిబంధన ప్రకారం పనిచేస్తే కొలతలు వేసి కూలి చెల్లిస్తామని ఉపాధి హామీ అధికారులు చెప్పడం ఇక్కడ విశేషం. మండలంలోని ఉపాధి హామీ పనులు ఫీల్డ్ అసిస్టెంట్లకు వరంగా మారాయి. వేసవి వస్తే ఉపాధి హామీ సిబ్బంది కి డబ్బులే డబ్బులు.. అది ఎలా అంటారా కేంద్ర ప్రభుత్వం గ్రామంలో ఉపాధి కూలీలకు వంద రోజులు పని కల్పించి రోజుకు గరిష్టంగా 250 చెల్లిస్తారు. వారానికి కనీస వేతనం 1400 వచ్చేలా పనిచేయిస్తారు. ఇదే ఉపాధి హామీ అధికారులకు వరంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కొత్తగా ఫీల్డ్ అసిస్టెంట్లు రంగంలోకి దిగారు. మీరు పని చేయవద్దు వారానికి 100 ఇవ్వండి. మంత్రంగా చేయండి మిగతాది అంతా మేం చూసుకుంటాం. 1400 అక్షరాలా ఇప్పిస్తాం. అది మా బాధ్యత అని ఉపాధి కూలీలకు మాయమాటలు చెప్పి దోచుకుంటున్నారు. మండలంలో కొండ సముద్రం , అమ్మపాలెం, కాకుటూరు కాకుపాలెం, సింగమనేని పల్లి తదితర గ్రామాల్లో మస్టర్ల మాయాజాలం జోరుగా జరుగుతుంది. వారానికి 100 రూపాయలు వసూలు చేస్తూ లక్షల సంపాదిస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ఇది ఏంటి అని మండల స్థాయి అధికారులు ప్రజాప్రతినిధులు ప్రశ్నించే పరిస్థితి లేదని అంటున్నారు. ఎందుకంటే ఎవరి వాటాలు వాళ్ళకి వెళ్తున్నాయని తెలుస్తోంది. ఇక్కడ అంతా మా ఇష్టం వింటే వినండి లేకపోతే లేదని ప్రజాప్రతినిధులు బెదిరించే స్థాయికి ఫీల్డ్ అసిస్టెంట్లు కొందరు బెదిరించే స్థాయికి దిగారని కూడా తెలుస్తోంది. వేసవి ఉపాధి హామీ పనులు అధికారులకు కల్పవృక్షంగా మారాయి. మండలంలో ఫీల్డ్ అసిస్టెంట్లు కొందరైతే మాత్రం ఉపాధి కూలీలను బెదిరించి మరీ వారానికి 100 ఇవ్వాల్సిందే అంటూ అడిగినంత ఇవ్వకపోతే కుదరదని కింది స్థాయి నుంచి పై స్థాయి వరకు అందరికీ ఇవ్వాలని చెబుతున్నట్లు తెలుస్తోంది. లేదంటే కూలీలకు మూడు మీటర్లు వెడల్పు, అడుగు లోతు తీయాలని కూలీలను బెదిరి స్తున్నారని చెబుతున్నారు . ఇదేమని అడిగితే పనిచేస్తే కదా డబ్బులు వచ్చేదని అధికారులు చెప్పడం గ్రామంలో అధికార పార్టీ నాయకులకు తెలియకుండా ఫీల్డ్ అసిస్టెంట్లు దోచుకుంటున్నారు. ఇకనైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలో ఉపాధి హామీ అవతలపై విచారణ చేపట్టి ఉపాధి కూలీలకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ల పై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

**బయట ఊర్లలో ఉన్న వారికి పేమెంట్.**

గ్రామంలో లేకుండా బయట ఊర్లలో ఉన్న వారికి కూడా పనికి వచ్చినట్లు చూపించి పేమెంట్ చేస్తున్నారు. ఎక్కువ మంది బెంగుళూరు, హైదరాబాద్ లో ఉన్న వారికి పేమెంట్ చేసినట్లు తెలుస్తోంది. అంతే కాకుండా గ్రామంలో ఉండి పనికి రాని వారికి కూడా వారికి 100 తీసుకుని పేమెంట్ చేస్తున్నారని చెబుతున్నారు.

**టిఏలపై ఫీల్డ్ అసిస్టెంట్లు తిరుగుబాటు**

సాధారణంగా టెక్నికల్ అసిస్టెంట్లు ఉపాధి కూలీలకు కొలతలు ఇచ్చి పని చేయించాలి. ఇందు ఫీల్డ్ అసిస్టెంట్ సహకారం ఉంటుంది. అయితే టెక్నికల్ అసిస్టెంట్లు కొందరైతే ఫీల్డ్ అసిస్టెంట్లు తో కుమ్మక్కు కావడంతో ఇదే అసలు గా తీసుకుని ఓ ఫీల్డ్ అసిస్టెంట్ మాత్రం ఏకంగా టెక్నికల్ అసిస్టెంట్ ను బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిసింది. జరిగిన విషయాన్ని జపెన్ పవర్ ఆ టెక్నికల్ అసిస్టెంట్ ను వివరణ కోరగా నిజమే అని అన్నారు. 100 రూపాయలు వసూలు చేయొద్దని చెప్పినందుకు నీ అంతు చూస్తానని పార్టీ లో పెద్ద పెద్ద నాయకులు పేర్లు చెప్పి బెదిరిస్తున్నారని చెప్పుకొచ్చారు.

# వసతుల కల్పనకు ప్రత్యేక శ్రద్ధ

## - రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి

## - గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థికి మంత్రి పరామర్శ





**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 26**

సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి పేర్కొన్నారు. శనివారం ఉదయం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి ఒంగోలు లోని జిజిహెచ్ ను సందర్శించి శుక్రవారం రాత్రి సింగరాయకొండ బాలుర వసతి గృహంలో ప్రమాదవశాత్తు గాయపడి చికిత్స పొందుతున్న 8వ తరగతి విద్యార్థి ఎస్. ఆంజనేయులు ను మరియు ఈ నెల 21 న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహంలో పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న మొదటి సంవత్సరం ఇంటర్ విద్యార్థి శివకుమార్ ను పరామర్శించారు. వీరి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ప్రమాదమేమీ లేదని వైద్యులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా మంత్రి డా డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మాట్లాడుతూ, సింగరాయకొండ గృహంలో గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థి ఆంజనేయులు ను అలాగే ఈ నెల 21 న పాము కాటుకు గురై చికిత్స పొందుతున్న గిద్దలూరు కళాశాల బాలుర వసతి గృహం విద్యార్థి శివ కుమార్ ను పరామర్శించడం జరిగిందని, వీరి ఆరోగ్య పరిస్థితి బాగుందని ఏమీ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వీరికి మెరుగైన చికిత్స అందించాలని వైద్యులను ఆదేశించడం జరిగిందని మంత్రి తెలిపారు. ఈ రెండు సంఘటనలు జరిగిన వెంటనే సాంఘిక సంక్షేమ శాఖ అధికారులు తక్షణం స్పందించి వీరికి మెరుగైన వైద్య సేవలు అందేలా జీజీహెచ్ లో చేర్పించడం జరిగిందన్నారు. సంక్షేమ వసతి గృహాలలో చదువుచున్న విద్యార్థుల సంక్షేమం, వసతుల కల్పన, ఆరోగ్యం, చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నట్లు మంత్రి తెలిపారు. మంత్రి వెంట ఆర్డీఓ లక్ష్మీ ప్రసన్న, డిడి సోషల్ వెల్ఫేర్ లక్ష్మా నాయక్, జీజీహెచ్ వైద్యులు డాక్టర్ నామినేని కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# పేదరికం లేని సమాజమే పీ- 4 లక్ష్యం

## ముఖ్యమంత్రి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు: మంత్రి ఆనం

## 2047 నాటికి రాష్ట్రంలో పేదరికం ఉండకూడదు అన్నదే ముఖ్యమంత్రి ఆలోచన: మంత్రి డోలా

## సి.ఎస్.ఆర్. ఫండ్స్ నుంచి కూడా మార్గదర్శకులు ముందుకు వచ్చేలా చూడాలి: ఎంపీ మాగుంట

**మార్కాపురం ఆర్.సి ఇంచార్జ్ పెన్ పవర్ జూలై 26**









పేదరికం లేని సమాజాన్ని రూపొందించటమే లక్ష్యంగా పీ - 4 కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రత్యేకంగా ప్రవేశపెట్టారని రాష్ట్ర దేవాదాయ శాఖ జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం పై శనివారం మార్కాపురంలోని సౌజన్య ఫంక్షన్ హాలులో జిల్లా అధికారులతో ఆయన ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా బాలవీరాంజనేయ స్వామి, ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, పలువురు శాసనసభ్యులు, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ, ఇతర ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ స్వర్ణాంధ్ర - 2047 కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన విజన్ యాక్షన్ ప్లాన్ లో పది సూత్రాలు ఉన్నాయన్నారు. వీటిలో పేదరిక నిర్మూలన కూడా ఒకటి అని చెప్పారు. పీ - 4 ద్వారా పేదరికం లేని సమాజం ఆవిష్కృతం కావాలన్నది ముఖ్యమంత్రి లక్ష్యమని ఆయన తెలిపారు. ఇందులో భాగంగా సమాజంలో అభివృద్ధిపరంగా;;పైస్థాయిలో ఉన్న 10 శాతం ప్రజలు, కిందిస్థాయిలో పేదరికంతో బాధపడుతున్న 20% కుటుంబాలకు పలు రకాలుగా చేయూతనిచ్చి పేదరికాన్ని ఆయా కుటుంబాలు అధిగమించేలా చూడడమే ఈ పథకం ఉద్దేశమని తెలిపారు. ఈ దిశగా చేయూత అవసరమైన కుటుంబాలు ప్రకాశం జిల్లాలో 74 వేలకు పైగా ఉన్నట్లు గుర్తించామన్నారు. వీటిని బంగారు కుటుంబాలుగా పేర్కొంటున్నట్లు చెప్పారు. ఆయా కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచే వారిని మార్గదర్శకులు అని పేర్కొంటున్నట్లు తెలిపారు. మార్గదర్శకులు ఆర్థిక సహాయమే చేయాలన్నది ఈ పథకం ఉద్దేశం కాదని, బంగారు కుటుంబాలు పేదరికాన్ని అధిగమించేలా వివిధ రకాలుగా మార్గదర్శకం చేయాల్సి ఉంటుందన్నారు. ఆయా అవసరాలను, కుటుంబాలను సచివాలయ సిబ్బంది ద్వారా ఇప్పటికే గుర్తించామన్నారు. ప్రత్యేకంగా రూపొందించిన వెబ్ సైట్ లో ఈ వివరాలను పొందుపరిచినట్లు చెప్పారు. ప్రభుత్వము అందిస్తున్న సంక్షేమ పథకాలకు అదనంగా ఇతర సహాయం ఏమైనా బంగారు కుటుంబాలకు అవసరమని గుర్తిస్తే, ఆ దిశగా సహాయం చేసేందుకు మార్గదర్శకులు ముందుకు వచ్చేలా చూడాలని మంత్రి కోరారు. పేద కుటుంబాల్లోని పిల్లలను చదివించడం, ఆయా కుటుంబాలకు అవసరమైన జీవనోపాధి కల్పనకు శక్తి మేరకు కృషి చేయటం,;;దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్నావారికి వైద్యం కోసం చేయూతనివ్వటం, అర్హత ఉన్నప్పటికీ ప్రభుత్వం నుంచి లభించాల్సిన సంక్షేమ పథకాల ప్రయోజనం ఆయా కుటుంబాలకు దక్కనప్పుడు ఈ విషయాన్ని అధికారులు దృష్టికి తీసుకెళ్లి లబ్ది కలిగేలా చూడటం వంటి సహాయం చేయవచ్చని చెప్పారు. బంగారు కుటుంబాలకు ఉన్న ఆర్థికేతర అవసరాలను తీర్చుకోవటముపై అవగాహన కల్పించవచ్చున్నారు. ముఖ్యమంత్రి ఆలోచనలు, ఆశయ సాధనకు అనుగుణంగా సహాయం చేసే శక్తి ఉన్న వారందరూ తమ వంతు బాధ్యత తీసుకునేలా చూడాలని పిలుపునిచ్చారు. మంత్రి స్వామి మాట్లాడుతూ... ప్రతి పేద కుటుంబం సాధికారత సాధించేలా అవసరమైన మార్గదర్శకులను గుర్తించాలని ఉద్యోగులకు చెప్పారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరికం ఉండకూడదు అన్నది ముఖ్యమంత్రి ఆలోచనగా తెలిపారు. ముఖ్యమంత్రి ఆలోచన విధానం, ఆశయ స్ఫూర్తితో ఉద్యోగులు పనిచేయాలని ఆయన దిశా నిర్దేశం చేశారు. ఎంపీ మాట్లాడుతూ... మెరుగైన సమాజం కోసం ముఖ్యమంత్రి వినూత్న ఆలోచనలతో ముందుకు వెళుతున్నట్లు చెప్పారు. పి - 4 పథకంలో మార్గదర్శకులను ప్రోత్సహించాలని సూచించారు. నిబంధన మేరకు సి.ఎస్.ఆర్. ఫండ్స్ నుంచి కూడా మార్గదర్శకులు ముందుకు వచ్చేలా చూడాలన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 74,911 బంగారు కుటుంబాలను గుర్తించామన్నారు. ఇప్పటివరకు 5434 మార్గదర్శకులు ముందుకు వచ్చి 31,367 కుటుంబాలను దత్తత తీసుకున్నట్లు చెప్పారు. ఆగస్టు 15వ తేదీ నాటికి అన్ని కుటుంబాలను దత్తత తీసుకునేలా మార్గదర్శకులను గుర్తించడంపై దృష్టి పెట్టామన్నారు. ఈ దిశగా ఇప్పటికే పరిశ్రమలు, ప్రైవేటు ఆసుపత్రులు, ప్రైవేటు విద్యాసంస్థలు, కాంట్రాక్టర్లతో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి పి-4 పథకం యొక్క లక్ష్యాలను, ఉద్దేశాన్ని స్వయంగా తాను వివరించానన్నారు. ఒంగోలు, సంతనూతలపాడు, గిద్దలూరు, మార్కాపురం, కనిగిరి శాసనసభ్యులు దామచర్ల జనార్ధన రావు, బి ఎన్ విజయ్ కుమార్, ముత్తుమల అశోక్ రెడ్డి,కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, దర్శి, ఎర్రగొండపాలెం నియోజకవర్గాల టిడిపి ఇన్చార్జిలు ఎరిక్షన్ బాబు, గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ పీ - 4 కార్యక్రమాన్ని విజయవంతం చేసి, పేదరికం లేని సమాజ ఆవిష్కరణ కోసం అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. మానవసేవే మాధవ సేవగా భావించి ప్రజాప్రతినిధలుగా తాము కూడా ఆదర్శవంతమైన మార్గదర్శకులు గా నిలుస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాలకృష్ణ, మార్కాపురం సబ్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, అన్ని నియోజకవర్గాల పీ - 4 స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# పొదిలి ఏఎంసి చైర్మన్‌ను కలసిన ఎంపీడీవో



**పొదిలి, పెన్ పవర్, జూలై 26**

పొదిలి మార్కెటింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ సయ్యద్ ఇమామ్ సా పొదిలి మండల పరిషత్ అభివృద్ధి అధికారి శోభన్ బాబు కలుసుకున్నారు శనివారం నాడు ఎంపీడీవో శోభన్ బాబు పట్టణంలోని ఇమాంస క్లినిక్ లో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు ఈ సందర్భంగా డాక్టర్ ఇమాంస ను ఎంపీడీవో శోభన్ బాబు శాలువా తో సత్కరించి, పూల బొకే అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.

## ఎస్సి, బిసి హాస్టల్స్ ను తనిఖీ చేసిన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్

### బోర్డర్స్‌కు నాణ్యమైన భోజనం అందించాలి

### వసతి సౌకర్యాలు మెరుగు పరచాలి

### మంచి క్రమశిక్షణ ఆలవర్చాలి



**గిద్దలూరు పెన్ పవర్ జూలై 26**

గిద్దలూరు పట్టణంలోని యస్. సి గర్ల్స్ హాస్టల్ ,బిసి గర్ల్స్ హాస్టల్, ఎస్సీ కాలేజీ బాయ్స్ హాస్టల్ లను గిద్దలూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ. ఓంకార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు .గతంలో తనిఖీ చేసినప్పుడు గుర్తించిన హాస్టల్ లోని లోపాలను హాస్టల్ అధికారులు సరిచేయటం , హాస్టల్ లను ఆధునికరించినందుకు జడ్జి వసతి గృహ సంకేమాధికారులు అభినందయించారు. బీ.సి గర్ల్స్ హాస్టల్ లో మురునీరు బయటకు వెళ్లే వీలు లేక, ఇంకుడు గుంతలు లేక వర్షం నీరు నిలిచిపోవడాన్ని గమనించిన జడ్జి ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేయించాలని సూచించసారు సరిచేసుకోవాలని వసతి గృహంలో నివసించే బోర్డర్స్కు నాణ్యమైన భోజనం అందించాలని, వసతి సౌకర్యాలు మెరుగు పరచాలని ఆదేశించారు. ప్రధానంగా పిల్లల్లో క్రమశిక్షణ వాల్వఅర్చాలని . కోరారు ఈ కార్యక్రమంలో యస్.సి. సహాయ సంక్షేమాధికారి ఎన్. అమ్మాజీ ,బి.సి గర్ల్స్ హాస్టల్ వసతి గృహ సంక్షేమాధికారి పార్వతి బాయ్,విద్యార్థులు,కోర్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో ఆలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయండి

### రాష్ట్ర మంత్రి ఆనం'కు ఎమ్మెల్యే ముత్తుముల వినతి

**గిద్దలూరు పెన్ పవర్ జూలై 26**

రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి , ప్రకాశం జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి ని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి శనివారం ఉదయం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అశోక్ రెడ్డి గిద్దలూరు నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మంత్రి దృష్టికి తీసుకెళ్లారు . . గిద్దలూరు నియోజకవర్గంలోని దేవాలయాలకు సంబంధించిన డి డి ఎన్ ఎస్ స్కీమ్ త్వరితగతిన విడుదల చేయాలని, ఇప్పటికే మంజూరైన ట్రైబల్ వెల్ఫేర్ బాలికల గురుకుల పాఠశాల నిర్మాణానికి డి ఎమ్ ఎఫ్ నిధులను విడుదల చేయాలని, సి జి ఎఫ్ గ్రాంట్ నుండి బెస్తవారిపేట మండలం, మోక్షగుండంలోని శ్రీ ముక్తేశ్వరస్వామి దేవస్థానం, గిద్దలూరు మండలం, నరవ గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం, మరియు కొమరోలులోని శ్రీ రామాంజనేయ, శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కోరారు . ఈ అంశాల మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి సానుకూలంగా స్పందించి, ఆలయాల అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి తెలిపారు.



# కార్గిల్ విజయం- ప్రపంచానికి ఆదర్శం

### 1999లో కార్గిల్ యుద్ధంలో దేశ రక్షణ కోసం ప్రాణాలను అర్పించిన వీర జవాన్లకు వందనాలు

### దేశభద్రత కోసం అత్యున్నత త్యాగం చేసిన అమరవీరులు మనందరికి గర్వకారణం

### కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి









**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 26**

దేశం కోసం భారత సైన్యం చూపిన ధైర్యం, వ్యూహం ప్రపంచానికి ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అన్నారు. శనివారం కార్గిల్ విజయ్ దివస్ దినోత్సవం సందర్భంగా స్థానిక తర్లుపాడు రోడ్డు లోని అమరవీరుల స్థూపం వద్ద ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రివాసంశెట్టి సుభాష్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ భారత సరిహద్దుల వద్ద వాస్తవాధీన రేఖను దాటి మన దేశంలోకి అక్రమంగా ప్రవేశించిన పాకిస్తాన్ సైన్యాన్ని సుమారు 80 రోజుల వీరోచిత పోరాటంతో తరిమి కొట్టారని అన్నారు. 1999 జులై 26న 'ఆపరేషన్ విజయ్'ను విజయవంతంగా పూర్తిచేసిన సైన్యానికి కార్గిల్ విజయ దినోత్సవ వందనాలు తెలిపారు. అత్యంత క్లిష్టమైన వాతావరణ పరిస్థితుల్లో పర్వత శిఖరాలను పునఃప్రాపించడంలో కార్గిల్ యుద్ధంలో సైనికులు తమ ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడేరని అన్నారు. ఆపరేషన్ విజయ్ విజయవంతం కావడంలో ఉన్నత స్థాయి నాయకత్వం, సమిష్టి శక్తి, సైనికుల త్యాగం ప్రధాన పాత్ర పోషించాయనీ అన్నారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ అమరుల త్యాగాలను వృథా కాకుండా చూసుకోవడం మన బాధ్యత అని అన్నారు. శాంతి, సమగ్రత కోసం మిలటరీ, సివిలియన్ సమన్వయంతో దేశాభివృద్ధిలో ప్రతి ఒక్కరికి పాత్ర ఉందన్నారు. యువత దేశం కోసం ప్రాణాలు పెట్టిన సైనికుల బాటలో నడిచే విధంగా యువతను ప్రేరేపించాలని కోరారు. దేశభక్తిని పెంపొందించుకునే విధంగా విద్యా సంస్థల్లో దేశరక్షకుల ఘనతను తెలియజేయాలన్నారు. అమరుల కుటుంబాలకు మా హృదయపూర్వక సానుభూతి, కృతజ్ఞతలు తెలిపారు. వారి త్యాగం వలన మనం నేటి స్వేచ్ఛా వాతావరణంలోజీవిస్తున్నామని. వారసత్వంగా వీరత్వాన్ని కొనసాగేలా, అమర వీరులకు జ్ఞాపకాల రూపంలో స్మారకులు, పార్కులు, స్కాలర్షిప్లు ఏర్పాటు చేయడం ద్వారా వారి సేవలను చిరస్థాయిగా గుర్తుంచుకోవాలన్నారు. సేనల బలోపేతానికి ప్రభుత్వ కృషి చేస్తుందని ప్రధానమంత్రి మోడీ నాయకత్వంలో ఎన్డియే కూటమి ప్రభుత్వం భారత సైన్యానికి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, సరైన వనరులు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి ఇమ్మడి కాశీనాథ్, బిజెపి ఇన్చార్జి కృష్ణారావు, మాజీ సైనికులు,అధికారులు పాల్గొన్నారు.

## ఆర్టీసి స్థలాల ప్రైవేటు లీజులను రద్దు చేయాలి

### - ఎస్ డబ్ల్యూఎఫ్ ఒంగోలు డిపో కమిటీ డిమాండ్



**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 26**

ప్రభుత్వ రంగాల్లో కీలకమైన రవాణా రంగంలోని ఆర్టీసీ ప్రజలకు రవాణా సౌకర్యం కల్పించడంలో ప్రధాన పాత్ర పోషిస్తుందని, ఆర్టీసీ ప్రభుత్వ స్థలాలను కార్పొరేట్ సంస్థలైన లూలు బడా కార్పొరేట్ సంస్థలకు షాపింగ్ మాల్స్ కి అప్పజెప్పే విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని లీజులను రద్దు చేయాలని ఎస్డబ్ల్యూఎఫ్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అయ్యప్ప రెడ్డి ,సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు లు డిమాండ్ చేశారు. స్థానిక ఎస్డబ్ల్యూఎఫ్ ఒంగోలు డిపో కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఆర్టీసీ డిపో వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఒంగోలు డిపో నాయకులు ఎస్కే మీరావలి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కార్యదర్శి ఎం. అయ్యప్ప రెడ్డి ,సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ ప్రభుత్వ రంగ స్థలాల్లో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారులకు వచ్చిన తర్వాత బ్యాంకులు ,ఎల్ఐసి, ఆస్తులు స్థలాలని కారుచౌకగా టాటా, అదాని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పే కుట్ర జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఆర్టీసీ కార్మికుల, ప్రజల భాగస్వామ్యంతో ముందుకి తీసుకెళ్తామని ఈ విధానాన్ని వెనక్కి తీసుకుపోతే అందరూ కలిసి ప్రజా పోరాటానికి సిద్ధమవుతామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు ఒంగోలు నగర కార్యదర్శి టి మహేష్ , రీజినల్ జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసరావు, ఒంగోలు డిపో అధ్యక్ష కార్యదర్శులు యు.హరిబాబు, కె వెంకటేశ్వర్లు సిఐటియు నగర ఉపాధ్యక్షులు తంబి శ్రీనివాసులు, జి రమేష్ ఒంగోలు డిపో నాయకులు ఎన్.వీరాస్వామి, ఆర్ జగన్, మోహన్ రావు, కే సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భైరవకోనలో విద్యార్థుల సందడి



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 26**

మండలంలోని ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రం భైరవకోనకు పామూరు శ్రీ వెంగమాంబ జూనియర్ కాలేజీ ఉపాధ్యాయులు, విద్యార్థులు శనివారం సందర్శించారు పకృతి అందాలు మధ్య జలపాతం శబ్దంతో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు భైరవకోన ప్రాంతంలోని చారిత్రక విశేషాలను అధ్యాయనం చేశారు ఉపాధ్యాయులు విద్యార్థులకు భైరవకోన ప్రదేశం పట్ల అవగాహన కల్పించారు విద్యార్థులు ఆనందోత్సవాలతో జలపాతంలో స్నానమాచరించి అనంతరం భైరవేశ్వర స్వామి, త్రిముఖ దుర్గాదేవి, సంగమేశ్వర స్వామి ఆలయంలలో పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు అర్చకులు గోత్రనామాలతో ఆశీర్వచనం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్య నిర్వహణాధికారి వంశీకృష్ణారెడ్డి ప్రత్యేక ఆలయ సిబ్బందిని ఏర్పాటు చేశారు.

# పరిశ్రమలు ఉన్న అభివృద్ధి నిల్

### మార్కాపురంలో పరిశ్రమలు వెనుకబడి పోతున్నాయి -వాటి అభివృద్ధికి సహకరించండి

### రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ కు వినతి పత్రం అందజేసిన

### బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు, పలువురు నాయకులు

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 26**

పలకల పరిశ్రమతో పాటు పలు పరిశ్రమలు మార్కాపురంలో ఉన్నప్పటికీ అవి అభివృద్ధికి నోచుకోక జీవన ఉపాధి కోసం వలసలు వెళ్ళవలసిన పరిస్థితి నెలకొని ఉందని స్థానిక బిజెపి నాయకులు మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక పంచాయతీరాజ్ అతిథి గృహంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ పివి కృష్ణారావు, స్థానిక బిజెపి నాయకులు కలిసి వినతి పత్రం అందించారు. మార్కాపురం లోని పరిశ్రమలను నూతన రూపుదిద్దాలని కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ను కోరారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతంలో ఎంతోమంది కార్మికులు ఉన్నప్పటికీ జీవనోపాధి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ వలసలు వెళ్ళవలసిన పరిస్థితి అని ఆయనకు తెలిపారు. కార్మికులకు తగిన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు పాదర్తి ఆంజనేయులు, డాక్టర్ కిరణ్ ,సతీష్, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## కూటమిపాలనలోనే అభివృద్ధి సంక్షేమం

### కార్యక్రమంలో పాల్గొన్న బోయిన రాయుడు



**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 26**

కూటమి ప్రభుత్వ పాలనతోనే రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధి మొదలైందని టిడిపి నాయకులు బోయిన రాయుడు పేర్కొన్నారు. కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల టిడిపి అధ్యక్షుడు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు శనివారం మండల కేంద్రమైన సి ఎస్ పురం లో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంను నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి గురించి ప్రజలకు తెలియపరిచి కరపత్రాలను పంపిణీ చేశారు ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు, నెరవేర్చిన పథకాలను ఆయన స్థానికులకు తెలియపరిచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షే మానికి, రాష్ట్ర అభివృద్ధికి కట్టుబడి పాలన సాగిస్తుందని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చడమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు లక్ష్యమని అన్నారు. రాష్ట్రం అభివృద్ధి దిశగా పయనిస్తుందని, తల్లికి వందనం పథకం, దీపం పథకం ద్వారా సిలిండర్ గ్యాస్,అన్నా క్యాంటీన్లు, పింఛన్లు అమలు చేశారని, మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం, అన్నదాత సుఖీభవ వివిధ పథకాలు త్వరలో అమలు చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్లస్ టు కళాశాలలను ఇంటర్ బోర్డుకు అప్పగించడం తగదు

### యుటిఎఫ్ మండల శాఖ డిమాండ్

**సి ఎస్ పురం, పెన్ పవర్ జూలై 26**

పాఠశాల విద్యావ్యవస్థలో భాగంగా నడుస్తున్న హై స్కూల్ పరిధిలో ఉన్న ప్లస్ టు కళాశాలలో 30 పైన రోలు ఉన్న కళాశాలలను ఇంటర్మీడియట్ బోర్డుకు అప్పగించడం తగదని యుటిఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు నారి శెట్టి వెంకట్రామయ్య, ప్రధాన కార్యదర్శి షేక్ పాదుషా పేర్కొన్నారు ఈ సందర్భంగా శనివారం వారు మాట్లాడుతూ విద్యా, మౌలిక వసతులు, అధ్యాపకుల నియామకాలు మరియు విద్యార్థుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు హై స్కూల్ ప్లస్ కాలేజీలను స్కూల్ ఎడ్యుకేషన్ శాఖ పరిధిలోకి తీసుకురావాలని, బోధన వ్యవధి కలిగిన శాశ్వత ప్రాతిపాదికన పీ.జీ.టీ లను నియమించాలని, విద్యార్థుల ప్రయోజనాన్ని దృష్టిలో ఉంచుకొని తక్షణమే నిర్ణయం తీసుకోవాలని కోరారు నేటి విద్యార్థులకు నాణ్యమైన బోధన అవసరమైందని ఉపాధ్యాయులకు పూర్తి సమయం ఇవ్వాలని, విద్యార్థుల విద్యా ప్రమాణాలు మెరుగు పరచాలంటే ఉపాధ్యాయులపై ఉన్న బోధనేతర కార్యక్రమాలను తొలగించి బోధన కార్యక్రమాలకే పరిమితం చేయాలని డిమాండ్ చేశారు బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు జీతాలు సకాలంలో అందించే విషయంలో విద్యాశాఖ నిర్లక్ష్యం చేయడం తగదని, ఉపాధ్యాయుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు పడే పరిస్థితి ఏర్పడుతుందని, వెంటనే వారికి పొజిషన్ ఐడీలు కేటాయించి జీతాలు సకాలంలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని విద్యాశాఖను కోరారు.

# రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలి

## ప్రకృతి వ్యవసాయంపై మూడవరోజు శిక్షణ

**గిద్దలూరు పెన్ పవర్ జులై 26**


ప్రకృతి వ్యవసాయం పై శిక్షణ కార్యక్రమం మండలం ప్రజా పరిషత్ కార్యాలయంలో మూడవ రోజు నిర్వహించారు. శిక్షణా కార్యక్రమంలో పాల్గొన్న నాలుగు మండలాల గ్రామ వ్యవసాయ ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమ సహాయకులను ఉద్దేశించి ఇన్చార్జి సహాయ వ్యవసాయ సంచాలకులు షేక్ మహబూబ్ బాషా మాట్లాడుతూ మూడు రోజుల శిక్షణా కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయంపై నేర్చుకున్న అంశాలను గ్రామాల్లోని రైతుల వద్దకు తీసుకొని వెళ్లాలని , రైతులను ప్రకృతి వ్యవసాయం వైపు మళ్లించాలని రైతు సేవా కేంద్రం సిబ్బందిని కోరారు. గ్రామాల్లో సహజ సిద్ధంగా లభించిన ఆకులతో కషాయాలు ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు కాన మీరు మరలా మీ గ్రామాలలో రైతులకు నేర్పించి వాటిని పంటలపై పిచికారి చేసేటట్లు రైతులకు అవగాహన కల్పించాలని దీని వలన పురుగుమందుల ఖర్చు తగ్గడమే కాకుండా నేల , పర్యావరణం కాలుష్యం కాకుండా చేయవచ్చని తెలిపారు. అలాగే సోమవారం నుండి రైతు సేవ కేంద్రం సిబ్బంది అందరూ తమ గ్రామాల్లో వేసిన అన్ని పంటలను పంట నమోదు





చేయాలని ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకం కింద ఏడు పంటలైన పత్తి ,కంది ,మిర్చి, సజ్జ, మినుము, వరి, మరియు నువ్వు పంటలను రైతులు ఇన్సూరెన్స్ చేసుకునే విధంగా రైతులను ప్రోత్సహించాలని ఈనెల చివరి వరకు అవకాశం ఉందని వారికి అవగాహన కల్పించాలని గిద్దలూరు, కొమరోలు మండల వ్యవసాయ అధికారులు వై విజయ భాస్కర్ రెడ్డి కే రాజశ్రీ రైతు సేవ సిబ్బందిని ఆదేశించారు. అదేవిధంగా పొలంబడి పొలం పిలుస్తుంది కార్యక్రమంలో రైతులందరూ పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సూచించారు. ఈ కార్యక్రమంలో టెక్నికల్ వ్యవసాయ అధికారి జెడ్ మెర్సీ బెస్తవారిపేట మండల వ్యవసాయ అధికారి ఎస్కే రఫీ ఏఈవోలు నాలుగు మండలాల రైతు సేవ కేంద్రం సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

# మాలకొండలో భక్తుల సందడి



**వలేటివారిపాలెం పెన్ పవర్ జూలై 26**

అయ్యవారి పల్లి పంచాయతీ పరిధిలోని మాలకొండ లో వెలిసియున్న శ్రీ మాల్యాద్రి లక్ష్మీనరసింహస్వామి వారి సన్నిధిలో శనివారం భక్తులతో సందడి వాతావరణం నెలకొంది. రాష్ట్ర నలుమూలల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల నుండి వివిధ రూపాల ద్వారా రూ. 12,33,850 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్ చంద్రశేఖర్ తెలిపారు. ఆలయ అర్చకులు గౌరి శంకర్ నృసింహ చార్యులు స్వామివారిని అలంకరణ చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### తెట్టు కుమ్మరపాలెం జెండాచెట్టు వద్ద

# ఇరువురు ఘర్షణ

**పీడీ జీవన్, సాయిచంద్ ఒకరిపై ఒకరు దాడి, గాయాలు. వారి ఫిర్యాదుతో కేసు నమోదు.**



**గుడ్లూరు, పెన్ పవర్, జులై 26**

మండలంలోని తెట్టు గ్రామంలో కుమ్మరిపాలెం వద్దనున్న జండాచెట్టు వద్ద ఈ నెల 25వ తేదీ అనగా శుక్రవారం సాయంత్రం 04.30 నిమిషాల సమయంలో జరిగిన గొడవలో కూతల జీవన్ కుమార్, చాపల సాయి చందు ఒకరిపై ఒకరు దాడి చేసుకొని, గాయాలు కాగా వారు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేయడం జరిగినదని ఎస్సై వి.వెంకట్రావు శనివారం తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూతల జీవన్ కుమార్ అను అతను ఉలవపాడు మండలం రామాయపట్నం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పీడీ టీచరుగా పనిచేస్తూ, తను నివసించే కావలికి తన కారులో వెళుతున్న క్రమంలో, మండలంలోని కర్లపాలెం గ్రామానికి చెందిన చాపల సాయి చందు తన బైకుపై వెళుతుండగా తెట్టు కుమ్మరిపాలెం వద్దకు వెళ్లేసరికి ఎదురుగా వస్తున్న కూతల జీవన్ కుమార్ కారును గమనించి, వెనుకకు తిరిగి వచ్చి బైకు పక్కన పెట్టి కారు దగ్గరికి వచ్చి గతంలో ఉన్న మనస్పర్థలు కారణంగా జీవన్ కుమార్ తో అసభ్యకరంగా మాట్లాడుచుండగా ఇరువురు ఒకరిని ఒకరు తిట్టుకుంటూ వాగ్వాదం పెరిగి, కలబడి కొట్టుకోగా, జీవన్ కుమార్ కుడి చేయి చూపుడువేలును సాయి చందు కొరకగా, జీవన్ కుమార్ రాయి తీసుకొని సాయి చందు తల మీద కొట్టి, మరలా కారులో ఉన్న కత్తి తీసుకొని జీవన్ కుమార్ సాయి చందు మీదికి వెళ్ళగా, ఇరువురికి గాయాలయ్యాయని ఎస్సై తెలిపారు. వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకట్రావు తెలియజేశారు.

# క్విస్‌లో ఘనంగా 26వ కార్గిల్ విజయ్ దివస్






**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 26**

భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ పరాక్రమాన్ని రుచిచూపించిన రోజు జూన్ 26 1999. ప్రతి ఏడాది ఈ రోజున కార్గిల్ విజయ్ దివస్ నిర్వహిస్తారు. ఈ నేపథ్యంలో ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివస్ ని శనివారం ఘనంగా నిర్వహించారు. అమరవీరులను స్మరించుకున్నారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు కార్గిల్ గురించి, దేశ సైన్యం గురించి ప్రత్యేక సెమినార్ నిర్వహించారు. 34ఏ ఎన్ సీసీ బెటాలియన్ ఒంగోలుకు చెందిన సుబెదార్ మేజర్ పుష్పరాజ్ ప్రత్యేక సెమినార్ ఇచ్చారు. కార్గిల్ లో పోరాడిన తీరును ఆయన విద్యార్థులకు వివరించారు. కార్గిల్ లో పాల్గొని ప్రస్తుతం క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో విజిలెన్స్ ఆఫీసర్ గా చేస్తున్న హర్షవర్ధన్ కూడా అనుభవాలను పంచుకున్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో ఉన్న టెక్నాలజీ, పవర్ ఫుల్ గవర్నమెంట్ వల్లే కార్గిల్ లో గొప్ప విజయం సాధించినట్లు గుర్తు చేసుకున్నారు. అనంతరం మాట్లాడిన ఆర్మీ మాజీ కెప్టెన్ రమణయ్య యుద్ధ భూమిలో సైనికులు వీరోచితంగా పోరాడతారని అన్నారు. ఎన్ని ఇబ్బందుల ఎదురైనా పవర్ ఫుల్ గా ఎదుర్కొంటారని చెప్పారు. విద్యార్థులంతా సైనికులను స్ఫూర్తిగా తీసుకుని ఎన్ని ఇబ్బందులు కలిగినా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రిదేవి అమరవీరులకు నివాళులర్పించారు. సెమినార్ అనంతరం విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ వాలంటీర్లు పాల్గొన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు, డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్, ఎన్ ఎస్ ఎస్, ఎన్ సీసీ హెడ్ లు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఆర్ కె పల్లి లో పీ -4 బంగారు కుటుంబం గ్రామసభ

**ముఖ్య అతిథిగా స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ మునీర్**



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 26**

సామాజిక అవసరాలను తీర్చే విధంగా మార్గదర్శకుల ద్వారా బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని వారిని పేదరికం ఆర్థిక అసమానతలు నుండి బయటకు తీసుకురావడానికి పీ -4 బంగారు కుటుంబం ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని స్పెషల్ ఆఫీసర్ పశు వైద్య అధికారి డాక్టర్ మునీరు అన్నారు మండలంలోని ఆర్ కె పల్లి గ్రామపంచాయతీలో పీ -4 బంగారు కుటుంబం లబ్ధిదారుల ఎంపిక గ్రామసభను పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు గురువారం నిర్వహించారు ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా స్పెషల్ ఆఫీసర్ మునీర్ పాల్గొన్నారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ పేదరికం లేని సమాజం కోసం పీ-4 బంగారు కుటుంబం లబ్ధిదారుల ఎంపికను నిర్వహిస్తున్నామని గ్రామంలోని పేదలను గుర్తించి వారి అభివృద్ధికి మన వంతు సాయం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరూ తీసుకోవాలని కోరారు మార్గదర్శకులుగా మీ వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ సందర్భంగా బంగారు కుటుంబం లబ్ధిదారులను గుర్తించి పలువురికి మార్గదర్శకులను ఎంపిక చేశారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల లక్ష్మీదేవి, గ్రామస్తులు చావా చంద్రశేఖర్,చావా సుబ్బయ్య, పంచాయతీ కార్యదర్శి పాండురంగారావు, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఆగస్టు 20 నుండి 25 వరకు ఒంగోలులో ప్రజా కళా ఉత్సవాలు - ఏపీ ప్రజానాట్యమండలి

**క్రైం రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 26**

ఆగస్టు మాసంలో ఒంగోలులో జరగనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను పురస్కరించుకొని ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ఆగస్టు 20 నుండి 25 వరకు ప్రజా కళా ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నల్లూరి వెంకటేశ్వర్లు (అన్న), రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు చంద్ర నాయక్, చిన్నం పెంచలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఆర్ రామకృష్ణ పేర్కొన్నారు. ఈ ప్రజా కళా ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో ఏపీ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో నిర్వహించడం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా వెయ్యి మంది కళాకారులు, 100 గొంతుకలు నినాదంతో ఈ ప్రజా కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రజా కళా ఉత్సవాలకు శ్రీకాకుళం, విశాఖపట్నం, విజయనగరం నుండి తిరుపతి, కర్నూలు తో పాటుగా రాష్ట్రంలోని 23 జిల్లాల నుండి దాదాపు 1000 మంది కళాకారులు ఈ ఉత్సవాలలో పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమాలకు



సినీ, నాటక రంగ ప్రముఖులు, సాహితీవేత్తలు, కళాకారులు గోరేటి వెంకన్న, వందేమాతరం శ్రీనివాస్, జై రాజ్, మాదాల రవి, తమ్మారెడ్డి భరద్వాజ, బాబ్జి, అజయ్ ఘోష్ వంటి ప్రముఖులు హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ ప్రజా కళా ఉత్సవాలకు ప్రజలు విరివిగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మీడియా సమావేశంలో ఏపీ ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు ఆర్ పిచ్చియ్య, ఏ రామారావు, ఎస్ కే నజీర్, వి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

### సుపరిపాలన

# తొలి అడుగు కార్యక్రమంలో బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు

**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 26**

కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని అయ్యలూరివారిపల్లి గ్రామంలో శనివారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు డాక్టర్ బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన స్వయంగా ఇంటింటికీ తిరుగుతూ, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల దృష్టికి తీసుకెళ్లారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది పాలనలో ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో మేలు జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు తీరును, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని వారికి వివరించారు అనంతరం ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల సమస్యలను ప్రత్యేక యాప్ లో నమోదు చేశారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, క్లస్టర్ ఇంచార్జి కోనంగి వెంకట కొండయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు ముత్యాల వెంకటేశ్వర రెడ్డి, బూత్ కన్వీనర్ సమ్మన తిరుపతయ్య, కోకన్వీనర్ పి.సుకుమార్, సమ్మన రమణయ్య, బోయిన మాలకొండయ్య, కోటగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




# జూలై 30న విద్యుత్ భవనాలు ముట్టడి...

### స్మార్ట్ మీటర్ల ప్రక్రియను నిలిపివేయాలి...

### కాంగ్రెస్ పార్టీ ఒంగోలు నియోజకవర్గ కన్వీనర్ బి ఆర్ గౌస్ డిమాండ్

**కార్పొరేషన్ ఒంగోలు పెన్ పవర్ జూలై 26**



రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న విద్యుత్ విధానాలను, స్మార్ట్ మీటర్ల బిగింపు ప్రక్రియను నిరసిస్తూ జూలై 30వ తేదీన ఒంగోలులోని విద్యుత్ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని కాంగ్రెస్ పార్టీ ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం సమన్వయకర్త బి.ఆర్ గౌస్ అన్నారు. ఈ సందర్భంగా గౌస్ మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వంలో స్మార్ట్ మీటర్లు బిగించేందుకు గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదానితో ఒప్పందం చేసుకోవడం జరిగిందని అన్నారు. నాడు ఈ ఒప్పందాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన తెలుగుదేశం పార్టీ నేడు అదే ఒప్పందాన్ని కొనసాగిస్తుందని తెలిపారు. విద్యుత్ రంగాన్ని ప్రైవేటు పరం చేసే విధంగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తోందని చెప్పారు. బిజెపి చేతిలో కీలుబొమ్మగా ఉన్న కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆదానికి కట్టబెట్టడానికి సిద్ధమయ్యారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వానికి ప్రజల ప్రయోజనాల కంటే వ్యక్తిగత ప్రయోజనాలు ముఖ్యమయ్యాయని అన్నారు. విద్యుత్ భారం వలన రాష్ట్రంలో ఉన్న చిన్న పరిశ్రమలు మూత పడిపోతున్నాయని, రాష్ట్రం ప్రజల నెత్తిపై ట్రూ లవ్ అప్ చార్జీలు, ఎఫ్ పి పి సి ఏ చార్జీలు పేరుతో వినియోగదారులను ఆర్థికంగా దెబ్బతీస్తున్నారని, విద్యుత్ సంస్కరణల పేరుతో పచ్చని పొలాలను ప్రైవేటు వ్యక్తులకు ధారా దత్తం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అవలంబిస్తున్న చర్యలను ప్రజల ముందుకు తీసుకువెళ్తామని, అదేవిధంగ అడ్డుకోనేందుకు ప్రజలు కూడా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జూలై 30వ తారీఖున చేపట్టబోయే విద్యుత్ సౌధా ముట్టడికి ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# పోలు మాల్యాద్రి రెడ్డి నివాళులు అర్పించిన దద్దాల, గంగసాని

**పామూరు, పెన్ పవర్, జూలై26**

లక్ష్మీ నరసాపురం గ్రామ పంచాయతీకి చెందిన వైసీపీ నాయకులు పోలు మాల్యాద్రి రెడ్డి అనారోగ్యం కారణంగ మృతి చెందారు. పోలు మాల్యాద్రి రెడ్డి అనారోగ్యం కారణంగా మరణించారు..ఈ విషయం తెలుసుకొని శనివారం కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్, మండల అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, వైసిపి నాయకులతో కలిసి మాల్యాద్రి రెడ్డి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాల్యాద్రి రెడ్డి కుమారుడు పోలు మోహన్ ను ఓదార్చి ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో చప్పిడి సుబ్బయ్య ,కల్లూరి రామిరెడ్డి, గట్ల విజయభాస్కర్ రెడ్డి , జొన్నలగడ్డ గోవిందయ్య,శ్రీరామ శ్రీనివాసులు, జక్కు కృష్ణారెడ్డి జక్కు శ్రీనివాసరెడ్డి, సర్పంచి మన్నేపల్లి శేఖర్, జక్కు సుబ్బారెడ్డి తవ్వ మాలకొండ రెడ్డి కోటిరెడ్డి రామనారాయణరెడ్డి, చుండి మస్తాన్ గోల్కొండ రెడ్డి మోలే కృష్ణారెడ్డి మన్నేపల్లి ప్రతాప్ వేముల నారాయణ తదితరులు పాల్గొని నివాళులర్పించారు.



## కొత్తపల్లిలోని ఎస్ బి ఎన్ ఆర్ ఎం ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేసిన ఎంఈఓ 2 వెంకటరత్నం

### విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు పట్టిలను, మధ్యాహ్న భోజన పథకం రికార్డులను తనిఖీ చేసిన ఎంఈఓ



**కొమరోలు పెన్ పవర్ జూలై 26**

కొమరోలు మండలం కొత్తపల్లిలో గల ఎస్ బి ఎన్ ఆర్ ఎం ప్రాథమిక పాఠశాలను శనివారం కొమరోలు మండల విద్యాశాఖాధికారి 2 బొర్రా వెంకటరత్నం ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు. ఆ సందర్భంగా ఆయన విద్యార్థులు ఉపాధ్యాయుల హాజరు పట్టిలను పరిశీలించారు. ప్రభుత్వం విద్యార్థుల సౌకర్యార్థం అందజేస్తున్న నోటు పుస్తకాలు, పాఠ్యపుస్తకాలు ,స్కూల్ బ్యాగ్ ,షూ తదితర వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకునే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన అందించి వారి ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలని కోరారు. అనంతరం ఆ పాఠశాలలో అమలు జరుగుతున్న డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకాన్ని పరిశీలించి సంతృప్తి ప్రయత్నం చేశారు. ఆ కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కార్గిల్ అమరవీరులకు నివాళి



**కలెక్టరేట్ ఒంగోలు, పెన్ పవర్ జూలై 26**

భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుట్ర పన్నిన పాకిస్థాన్‌కు ఇండియన్ ఆర్మీ పరాక్రమాన్ని రుచిచూపించి అమరులైన భారత జవాన్లకు కార్గిల్ విజయ్ దివస్ ను పురస్కరించుకుని భాజపా జిల్లా కార్యదర్శి కాటా రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించారు.స్థానిక భీమరాజువారివీధి వద్ద గల కార్గిల్ స్థూపం వద్ద జరిగిన కార్యక్రమంలో అహల్య భాయి కన్వీనర్ జిల్లెళ్ళమూడి రమాదేవి, మాజీ సైనికులు ఇనమనమేల్లూరి సీత రామయ్య, గుర్రం సత్యనారాయణ, శివ ప్రసాద్ చీమకుర్తి, కే. సుధీర్, కారంశెట్టి పవన్, పేర్ల శ్రీనివాస్, తూనుగుంట పవన్,, బిజేవైఎం రాజేష్ వర్మ, సంతవేలూరు రవి, అనిల్, సుధాకర్, బాలాజీ పాల్గొన్నారు.

## సి ఎస్ పురంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం



**సి ఎస్ పురం, పెన్ పవర్ జులై 26**

సి యస్ పురం లో సుపరిపాలన –తొలి అడుగు కార్యక్రమం లో భాగంగా శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాలతో మండల టిడిపి అధ్యక్షులు బొమ్మనబోయిన వెంకటేశ్వర్లు సూచనల మేరకు మండల కేంద్రమైన బూత్ నెంబర్ 81లో శనివారం మండల క్లస్టర్ ఇంచార్జ్ షేక్ రజ్జాబ్ బాషా మరియు మాజీ స్కూల్ చైర్మన్ రేనాటి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలు గురించి ప్రజలకు వివరించారు వారి సమస్యలను అడిగి తెలుసుకుని కరపత్రాలను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అనర్హుల చేతిలోని భూములన్నీ అర్హులకు దక్కేవరకు ఉద్యమం

## వ్యవసాయ కార్మిక సంఘం మహాసభలో జిల్లా కార్యదర్శి కంకణాల







**పీసీపల్లి పెన్ పవర్ జూలై 26**

పేదలకు చెందిన భూములు మండలంలో పెద్ద సంఖ్యలో అనర్హుల చేతుల్లోకి చేరాయని, ప్రభుత్వ భూములు కూడా అన్యాక్రాంతం అయ్యాయని వాటన్నిటినీ పేదలకు దక్కే వరకు ఉద్యమించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల రెండవ మహాసభ అత్యాల ఇసాక్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ రెక్కల కష్టం మీదనే ఆధారపడి జీవించే కష్టజీవులకు వారి కాళ్లపై వాళ్లు నిలబడి జీవించాలంటే భూములు సాధించుకోవాలని, దున్నేవాడికి భూమి దక్కాలని స్వాతంత్రానికి పూర్వం నుండే అనేక పోరాటాలు జరిగిన ఫలితంగా 1955లో భూసంస్కరణల చట్టం వచ్చిందని తెలిపారు. భూస్వాములు, జమీందారుల చేతుల్లోని మిగులు భూములను, ప్రభుత్వ బంజర భూములను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘాలు, వామపక్షాలు దశాబ్దాలుగా చేసిన పోరాటాల ఫలితంగానే ఈ చట్టం వచ్చిందని తెలిపారు. 1934 లో నెల్లూరు జిల్లా అలాగానిపాడులో పుచ్చలపల్లి సుందరయ్య స్థాపించిన వ్యవసాయ కార్మిక సంఘం వ్యవసాయ కార్మికులు, పాలేర్లు, జీతగాళ్లకు భూమి పంచాలి, కూలి పెంచాలి, అస్పృశ్యత నివారించాలని, కష్ట జీవులను మనుషులుగా చూడాలి అని అనేక పోరాటాలు చేసిందని తెలిపారు. లక్షలాది ఎకరాలు పేదల చేతుల్లోకి వచ్చిన భూములు తిరిగి అన్యాక్రాంతం అవుతుంటే వాటిని అడ్డుకునే దానికోసం మళ్లీ చేసిన పోరాటాల ఫలితంగా 9/77 చట్టం వచ్చింది అని తెలిపారు. అసైన్డ్ భూములు అమ్మ రాదు, కొనరాదు అనేటువంటి ఆ చట్టాన్ని ఇటీవల కాలంలో నిర్వీర్యం చేసి అనర్హులకు అనుకూలంగా పాలకులు వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. పేదలు పోరాటాలతోనే ఆ చట్టాలను, భూములను కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.

కరువు కాలంలో కష్టజీవుల కడుపు నింపేందుకు వచ్చిన ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచి గ్రామీణ పేదరికం నిర్మూలించాలని కోరుతుంటే ఉన్న నిధులు తగ్గించే విధంగా కేంద్రం వ్యవహరించడం అన్యాయమని అన్నారు. దేశంలోని ఆర్థిక సంక్షోభం నివారించబడాలంటే దీన్ని విస్తరించడమే మార్గమని మేధావులు చెబుతున్న మాట మోడీ చెవికెక్కకపోవడం విచారకరమని అన్నారు. క్రింది స్థాయిలో అధికార పార్టీ నేతలు అందిన కాడకి ఉపాధి నిధులు మెక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పనిచేసిన 14 రోజుల్లో వేతనాలు ఇవ్వాల్సి ఉండగా నెలల తరబడి బకాయిలు పెడుతున్నారని అన్నారు. గ్రామీణ ఉపాధి సక్రమ అమలు కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు.

జిల్లా ఉపాధ్యక్షుడు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థను నిర్వీర్యం చేసి, ఆహార భద్రత చట్టానికి పాలకులు తూట్లు పొడుస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంటింటికి తిరిగి సరుకులు పంపిణీ చేసే వాహనాలను రద్దుచేసి రేషన్ షాపుల్లో ఇస్తామంటూన్నారని అన్నారు. నగదుబదిలి పేరుతో పేదలకు రేషన్ బియ్యం దూరం చేసే చర్యలు మానుకోవాలనీ అన్నారు. బడుగు బలహీనవర్గాల బిడ్డలను ప్రభుత్వ విద్యకు దూరం చేసేలా నూతన విద్యా విధానాన్ని తెచ్చారని అన్నారు. మోడల్ స్కూల్స్ పేరుతో నాలుగు కిలోమీటర్ల దూరంలోని బడికి వెళ్లలేక, ప్రవేట్ స్కూల్స్ పంపలేక చదువులు కోల్పోతారని ఈ విధానాలు మానుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సభలో వ్యవసాయ కార్మిక సంఘం గౌరవాధ్యక్షులు పి. మహేష్, మండల కార్యదర్శి బడుగు జనార్ధన్, జి మరియమ్మ, మార్కండేయులు, వై బాలయ్య, జి యాకోబు, కె చెన్నమ్మ. తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజ అభివృద్ధి

## జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి



**గిద్దలూరు పెన్ పవర్ జులై 26**

శాస్త్రీయ ఆలోచనలతోనే సమాజం అభివృద్ధి సాధిస్తుందని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు పి.స్వరూపరెడ్డి అన్నారు .ఇందుకోసం జనవిజ్ఞాన వేదిక గత 37 ఏళ్లుగా కృషి చేస్తుందన్నారు స్థానిక రాజు పారామెడికల్ కాలేజ్ ఆవరణలో జరిగిన జనవిజ్ఞాన వేదిక మహాసభల్లో పాల్గొని ప్రసంగించారు. సైన్స్ అంటే రసాయనాలు పరిశోధనలే కాదు. సువిశాల సమాజం కూడా మన చుట్టూ ఉన్న అనేక సమస్యలకు సైన్స్ తోనే పరిష్కారం అవుతుందన్నారు. సైన్స్ తగ్గిపోయిన కొద్దీ చాందస భావాలు ప్రభలి, హేతువాదం కనుమరుగుతుందని తద్వారా మానవత్వం మట్టి పాలవుతుందన్నారు. శాస్త్రీయ వైజ్ఞానిక దృక్పథాన్ని ప్రజల్లో ప్రచారం



చేయడంతో పాటు సగటు మనిషి జీవితంలో సైన్స్ అంతర్భాగము కావాలని ఆకాంక్షించారు. జన విజ్ఞాన వేదిక ఆవిర్భావం నుండి ప్రజా చైతన్య కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ కార్య క్రమములో విద్యార్థి మొదలుకొని శాస్త్రవేత్త వరకు, రైతు మొదలుకొని పారిశ్రామికవేత్త వరకు, సాధారణ వ్యక్తి మొదలుకొని మహా మేధావుల వరకు, ఉపాధ్యాయులు, కళాకారులు, వైద్యులు, అభ్యుదయవాదులు జనవిజ్ఞాన వేదిక నిర్మాణములో భాగస్వాములయ్యారని వివరించారు. జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు మండ్లా శ్రీనివాసులు మాట్లాడుతూ ఆగస్టు 9 ,10 తేదీలలో గిద్దలూరులో ప్రకాశం జిల్లా 18వ మహాసభలు జరుగుతున్నాయని విజయవంతముచేయాలని కోరారు. కర్ణాటక మహారాష్ట్ర లాగా మన అసెంబ్లీలో కూడా మూఢనమ్మకాల నిరోధక చట్టం చేయాలని కోరారు. జనవిజ్ఞాన వేదిక నాయకులు డి.జి.బ్రహ్మానంద రెడ్డి మాట్లాడుతూ మితిమీరిన స్మార్ట్ ఫోన్ ఇంటర్నెట్ వినియోగము విద్యార్థుల ఏకాగ్రతను, చదువును, సంస్కారాన్ని, వ్యక్తిత్వాన్ని దెబ్బతీస్తుంది అన్నారు. నేటి ఆధునిక యువతపై ఇంటర్నెట్ తీవ్రస్థాయిలో ప్రభావం చూపుతుంది అన్నారు. ఇంటర్నెట్ మత్తులో మునిగి తేలుతున్న యువత తమ లక్ష్యాలను పక్కనపెట్టి కంప్యూటర్లకు, స్మార్ట్ ఫోన్ లకు అతుక్కొని పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక ప్రచురించిన కర పత్రాలను విడుదల చేశారు.జనవిజ్ఞాన వేదిక నాయకులు డి. వెంకటేశ్వర్లు , కె. రాజా,ఎ.శివశంకర్, ఏ .విశ్వరూపం ,బి .ఈశ్వర్ కుమార్, కొండేటి రాజేష్ ,విజయలక్ష్మి ,నాగమణి షేక్ మహబూబ్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన మ్మరంగా సాగుతున్న సుపరిపాలన తొలి అడుగు కరపత్రాలు పంపిణీ





**కొమరోలు పెన్ పవర్ జూలై 26**

కొమరోలు మండలంలోని గ్రామాలలో సుపరిపాలలో తొలి అడుగు కరపత్రాలు పంపిణీ కార్యక్రమం గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి ఆదేశాల మేరకు, కొమరోలు సహకార సంఘం అధ్యక్షులు ముత్తుముల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో ముమ్మరంగా సాగుతున్నది. టిడిపి నేతలు, కార్యకర్తలు గ్రామాలలో పర్యటిస్తూ, ఇంటింటికి వెళ్లి కరపత్రాలు పంపిణీ చేస్తున్నారు .అందులో భాగంగా శనివారం కొమరోలు పంచాయతీలోని గోపాని పల్లి గ్రామంలో కొమరోలు వార్డు మెంబర్ షేక్ సుభాని, టిడిపి నేతలు పాలుగుల్ల మల్లికార్జున్ రెడ్డి ,వీరం రెడ్డి శంకర్ రెడ్డి తదితరుల ఆధ్వర్యంలో కరపత్రాల పంపిణీ ముమ్మరంగా సాగింది. ఆ సందర్భంగా కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి ,సంక్షేమ పథకాలను గిద్దలూరు నియోజకవర్గానికి శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి చేస్తున్న కృషిని నేతలు ప్రజలకు వివరించారు. వాటితో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు .వాటి పరిష్కారానికి గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి, కొమరోలు మండలం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంజీవరెడ్డి లకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వారు తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పట్టణ టిడిపి యువ నాయకులు కరీముల్లా ,బిన్నీభాష ,నాయబ్ రసూల్ ,షన్ను ,ఖాజావలి ,భాష తదితరులు పాల్గొన్నారు కాగా సూరవారిపల్లె గ్రామంలో ఆ పంచాయతీలోని తెలుగుదేశం పార్టీ నేతలు ,కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి సుపరిపాలనలో తొలి అడుగు కరపత్రాలను పంపిణీ చేశారు.

# మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సమన్వయంగా కృషి చేద్దాం

## అధికారులు, పార్టీ నేతలతో సమావేశం నిర్వహించిన మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ముత్తుముల సంజీవరెడ్డి

**కొమరోలు పెన్ పవర్ జూలై 26**

కొమరోలు మండల అభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి సహాయ సహకారాలతో అధికారులు, కూటమి పార్టీల నేతలు సమన్వయంగా కృషి చేద్దామని కొమరోలు మండల తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, కొమరోలు సహకార సంఘం చైర్మన్ ముత్తుముల సంజీవరెడ్డి పేర్కొన్నారు. కొమరోలు లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం అధికారులు, పార్టీల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఆ సమావేశానికి ముత్తుముల సంజీవరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆ సందర్భంగా ఆయన మాట్లాడుతూ , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక రెడ్డి సహాయ సహకారాలతో మండల అభివృద్ధికి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సమన్వయంగా కృషి చేద్దామని ఆయన కోరారు .రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రజలందరికీ అందే విధంగా కృషి చేయాలని, అప్పుడే రాష్ట్ర ప్రభుత్వ ఆశయం,గిద్దలూరు శాసనసభ్యులు అశోక్ రెడ్డి ఆశయం నెరవేరుతుందని



అన్నారు. కొమరోలు మండల అభివృద్ధికి ప్రజల సమస్యల పరిష్కారానికి గిద్దలూరు శాసనసభ్యులు పూర్తి సహకారం అందిస్తున్నారని, అందువల్ల అధికారులు ,పార్టీల నేతలు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని వాటిని తమ దృష్టికి తీసుకుని రావాలని ఆయన కోరారు. ఆ మేరకు తాను గిద్దలూరు ఎమ్మెల్యే అశోక్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజలు ఎన్నో ఆశలతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వాన్ని గిద్దలూరు శాసనసభ్యులుగా ముత్తుముల అశోక్ రెడ్డిని గెలిపించారని, అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం, శాసనసభ్యులు అశోక రెడ్డి సహాయ సహకారాలతో ప్రజల ఆశయాలు ఆశలు నెరవేర్చేందుకు కృషి చేయవలసిన బాధ్యత తమ అందరిపై ఉన్నదని ,ఇదొక సువర్ణ అవకాశమని ఆయన తెలిపారు. ఆ కార్యక్రమంలో కొమరోలు పంచాయతీ వీఆర్వోలు రమణారావు, పాండు తో పాటు పలువురు అధికారులు, కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

# మౌలిక వసతులకు చర్యలు తీసుకుంటాం-మంత్రి డోలా







**మార్కాపురం ఆర్.సి ఇన్చార్జి పెన్ పవర్ జులై 26**

వసతి గృహాలలో ఉంటున్న విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖామాత్యులు డాక్టర్ డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చెప్పారు. జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాతో కలిసి శనివారం రాత్రి మార్కాపురం పట్టణ శివారులోని రాయవరం అంబేద్కర్ గురుకుల పాఠశాల(బాలికలు)ను సందర్శించారు. డార్మెటరీ రూములు, టాయిలెట్లు, వంటగదిని వారు తనిఖీ చేశారు. భోజనం రుచి చూసి నాణ్యతను పరిశీలించారు. అనంతరం విద్యార్థినులతో ప్రత్యేకంగా మంత్రి, కలెక్టర్ మాట్లాడారు. నీటి సమస్య ఉందని, శానిటేషన్ సరిగా నిర్వహించడం లేదని విద్యార్థులు ఈ సందర్భంగా వారి దృష్టికి తెచ్చారు. ఈ సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానని మంత్రి చెప్పారు. తక్షణమే ఉన్నతాధికారులతో ఆయన మాట్లాడారు. వీటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా మంత్రి వెంట సబ్ కలెక్టర్ సహాదీత్ వెంకట త్రివినాగ్, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి లక్ష్మానాయక్, ఎస్సీ కార్పొరేషన్ ఈ.డీ. అర్జున్ నాయక్, ప్రధానోపాధ్యాయురాలు ఆశాలత, తహసిల్దార్ చిరంజీవి, ఇతర అధికారులు ఉన్నారు.

## ఘనంగా కమలా కాన్సెప్ట్ స్కూల్ కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలు





**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 26**

పట్టణంలోని కమలా కాన్సెప్ట్ స్కూల్ లో ఘనంగా కార్గిల్ విజయ్ దివాస్ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమం కమలా కాన్సెప్ట్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎంపీ పుల్లయ్య ఆధ్వర్యంలో జరిగింది . ఈ సందర్భంగా పుల్లయ్య మాట్లాడుతూ కార్గిల్ విజయ్ దినోత్సవం ప్రతిఏటా జూలై 26న దేశవ్యాప్తంగా జరుపుకుంటానని అన్నారు. 1999 జూలై 26న భారత సైన్యం పాకిస్తాన్ సైన్యంపై విజయం సాధించిన దానికి గుర్తుగా కార్గిల్ విజయ దివాస్ జరుపుకుంటున్నామని తెలియజేశారు. దేశ రాజధాని న్యూఢిల్లీలోని ఇండియా గేట్ వద్ద జరిగే వేడుకల్లో భారత ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొని అమరల వీరులకు నివాళులు అర్పిస్తారని తెలియజేశారు. పిల్లల్లో దేశభక్తి,దేశంపట్ల, జాతీయ సమైక్యత పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. విద్యార్థులు ఈ దేశం యొక్క అత్యున్నత పౌరులుగా ఎదగాలని వారు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు కార్గిల్ విజయ్ దివాస్ ఆకారంలో కూర్చుని, దేశభక్తిని చాటేటటువంటి పిరమిడ్స్ రూపాలతో విద్యార్థులను అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు, రాష్ట్ర అభివృద్ధి సమపాళ్లలో జరగడం అభినందనీయం

### షేక్ షంషూర్ సయ్యద్ అమీర్ బాబు షేక్ హాజీ గౌస్




**పామూరు, పెన్ పవర్, జూలై26**

రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ , రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందిస్తూ కూటమి ప్రభుత్వం తొలి ఏడాది పూర్తి చేసుకోవడం అభినందనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి బిజెపి నాయకులకు ధన్యవాదాలు తెలుపుతున్నట్లు సీనియర్ టిడిపి నాయకులు ప్రముఖ వ్యాపారవేత్త షేక్ షంషూర్, పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు షేక్ హాజీ గౌస్ అన్నారు. పట్టణంలోని 266 బూత్ పరిధిలో స్థానిక కూటమి నాయకులతో కలిసి వారు పర్యటించారు. తొలి ఏడాది రాష్ట్ర ప్రజలకు ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల వివరాల కరపత్రాన్ని స్థానికులకు అందజేసి, రాబోవు రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న పలు సంక్షేమ పథకాల వివరాలను వారికి వివరించడం జరిగింది. ఈ సందర్భంగా కొందరు మహిళలు మాట్లాడుతూ పెన్షన్ 4000 రావడం, బిడ్డలకు ఇద్దరున్నా ముగ్గురు ఉన్నా తల్లికి వందనం రావడం, గ్రామాల్లో సిమెంటు రోడ్లు నిర్మించడం ఇలా అన్ని మంచి కార్యక్రమాలు జరగడం సంతోషంగా ఉందని వారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ ఖాదర్ బాషా, షేక్ సలాం కాజాముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జవహర్ నవోదయ విద్యాలయంలో ఆరవ తరగతి ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలి

**మార్కాపురం టౌన్ పెన్ పవర్ జూలై 26**

తర్లపాడు మండలంలోని కలుజువ్వలపాడు గ్రామంలోని జవహర్ నవోదయ విద్యాలయంలో 2025-26 విద్యాసంవత్సరంలో ఆరవ తరగతి ప్రవేశానికి ఈనెల 29 లోగా దరఖాస్తు చేసుకోవాలని విద్యాలయ ప్రిన్సిపాల్ బ్రహ్మానంద్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. గతంలో సూచించిన విధంగా కుల ధ్రువీకరణ పత్రాలు ఆన్లైన్లో అప్లోడ్ చేయడంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న కారణంగా అవసరం లేదని తెలిపారు. విద్యార్థులే నేరుగా దరఖాస్తు చేసుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పించింది అన్నారు. పశ్చిమ ప్రకాశం జిల్లాలోని ఐదో తరగతి చదువుతున్న విద్యార్థులు అందరూ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.




# సైనికుల కుటుంబాలకు భారతీయులందరూ అండగా ఉంటారు -ఆళ్ళ హరి

**పెన్ పవర్, గుంటూరు, జులై.26**

దేశ సరిహద్దుల్లో భారత భూభాగాన్ని ఆక్రమించుకోవాలని కుయుక్తులు పన్నిన మాయావి పాకిస్తాన్ మూకలతో ప్రాణాలకు తెగించి పోరాడిన కార్గిల్ యుద్ధ వీరులకు యావత్ దేశం సదా ఋణపడి ఉంటుందని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. శనివారం విజయ్ దివస్ సందర్భంగా శ్రీనివాసరావుతోట రామానామక్షేత్రం వద్దనున్న భారతమాత విగ్రహానికి పూలమాలలు వేసి సైనికుల త్యాగాలను స్మరించుకున్నారు. కార్గిల్ లోని అత్యంత ఎత్తైన చియాచిన్ పర్వతాల్లో మైనస్ డిగ్రీల ఉష్ణోగ్రతలో కాళ్ళు , చేతులు తెగిపడుతున్నా లెక్కచేయకుండా దేశం కోసం ప్రాణాలకు తెగించి పోరాడిన జవానుల వీరచిత పోరాటాలను ప్రజలెప్పటికీ మరచిపోరన్నారు. దేశ సరిహద్దుల్లో కంటి మీద కునుకులేకుండా దేశాన్ని కంటికి రెప్పలా కాపాడుతున్న జవానులకు ప్రతీ భారతీయుని హృదయంలో ప్రత్యేక స్థానం ఉంటుందన్నారు. పాకిస్తాన్ పై సంపూర్ణంగా గెలిచిన కార్గిల్ యుద్ధం దేశం గర్వించదగ్గ విజయమని ఆళ్ళ హరి అన్నారు. తొలుత భారత్ మాతాకి జై , స్వతంత్ర భారత్ కి జై అంటూ నినాదాలిచ్చారు. కార్యక్రమంలో కూటమి నేతలు బండారు రవీంద్ర , కొలసాని బాలకృష్ణ , నాజర్ వలి , వడ్డే సుబ్బారావు , రామిశెట్టి ధరణి , చింతకాయల సాయి , బాలాజీ , జక్కా రాఘవులు , షంషేర్, తదితరులు పాల్గొన్నారు.

## మిషన్ గ్రీన్ గుంటూరు లోగో డిజైన్లకు జిఎంసి ఆహ్వానం...

### కమిషనర్ పులి శ్రీనివాసులు




**పెన్ పవర్, గుంటూరు, జులై 26**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఈ సీజన్ లో దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో వార్డ్ లవారీగా కార్యాచరణ సిద్ధం చేసుకొని చర్యలు తీసుకుంటున్నామని, స్వచ్ఛ గుంటూరు – క్లీన్ గుంటూరు కాన్సెప్ట్ లో మిషన్ గ్రీన్ గుంటూరు నినాదంతో లోగో డిజైన్ల కోసం నగర ప్రజలు, స్టేక్ హోల్డర్స్, విద్యార్థులు, వివిధ సంస్థల నుండి డిజైన్లను ఆహ్వానిస్తున్నామని, బెస్ట్ డిజైన్ గా ఎంపికైన డిజైనర్ కు నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఆకర్షణీయమైన డిజైన్ తో కూడిన లోగో కోసం ప్రజలు, విద్యార్థులు, స్టేక్ హోల్డర్స్ నుండి డిజైన్ లు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి కల్గిన వారు తాము రూపొందించిన లోగో డిజైన్ ను సెల్ఫ్ డిక్లరేషన్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలతో ఆగస్ట్ 15వ తేదీలోపు జిఎంసి వాట్సఅప్ నం. 9849908391 కు లేదా జిఎంసి మెయిల్ ఐడికి పంపవచ్చని తెలిపారు.

## అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన, విన్నకోట సురేష్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 26**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై పూరి గుడిసెను కోల్పోయిన నిరుపేద గిరిజన దంపతులు నక్కా కోటయ్య, ఉర్లమ్మలకు, జనసేన పార్టీ అండగా నిలిచింది. జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు విన్నకోట సురేష్ శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి, పార్టీ తరపున ఆర్థిక, వస్తు రూపంలో సహాయం అందజేశారు. ప్రమాదవశాత్తు దగ్ధమైన గృహాన్ని పరిశీలించిన విన్నకోట సురేష్, బాధితులకు రూ. 16,000 నగదుతో పాటు, మినీ గ్యాస్ సిలిండర్తో కూడిన స్టవ్, వంటపాత్రలు, బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నక్కా కోటయ్య, ఉర్లమ్మ, దంపతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, జనసేన నాయకులు తిరుమలశెట్టి దయాసాగర్, కారుమూరి ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షురాలు ఇనగంటి సునీత, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్డీఓ కార్యాలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

నరసరావుపేట పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వారి కార్యాలయం పునఃనిర్మాణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమర్థవంతమైన రెవెన్యూ సేవలు అందించేందుకు సరికొత్త మౌలిక వసతులతో కూడిన కార్యాలయం నిర్మాణం అవసరమైందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పారదర్శకంగా సేవలందించడమే ఈ కార్యాలయ పునఃనిర్మాణ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యాలయం నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారులు, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# గిద్దలూరు రైల్వేస్టేషన్ పరిశీలించిన గుంటూరు డి ఆర్ ఎమ్ సుధేష్ణ సేన్

## అమృత్ స్టేషన్ లో జరుగుతున్న అభివృద్ధి పనుల జాప్యం పట్ల ఆగ్రహం

## ఎక్కడి పనులు అక్కడే ఆగిపోయిన వైనం











**గిద్దలూరు పెన్ పవర్ జులై 26**

అమృత్ రైల్వే స్టేషన్ అభివృద్ధి పనులను శనివారం గుంటూరు డి ఆర్ ఎమ్ సుధేష్ణ సేన్ పరిశీలించారు. ఆమె ప్రత్యేక రైలు లో గిద్దలూరు చేరుకొని రైల్వేస్టేషన్ లో జరుగుతున్న అభివృది పనులను పరిశీలించారు. ఈ రైల్వేస్టేషన్ లో 2024 ఫిబ్రవరి 26న భారత ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ గా ప్రారంభించారు. అందుకు రు 11 కోట్లరూపాయల నిధులు కూడా మంజూరు అయ్యాయి. కానీ రైల్వేస్టేషన్ లో అభివృద్ధి పనులు నత్తనడకన సాగుతున్నాయి. స్టేషన్ లో ప్లాట్ ఫారం పై షెడ్ల నిర్మాణం, గ్రానెట్ బండ పరుపు, స్టేషన్లో ప్లాట్ ఫారం లు మారే వంతెనకు లిఫ్ట్ లు నిర్మాణం పనులు కొంత మేర జరిగాయి . కానీ పనులు జాప్యం జరుగుతుండటం పట్ల డి ఆర్ ఎమ్ సుధేష్ణ సేన్ అసంతృప్తి వ్యక్తంచేశారు. అమృత్ స్టేషన్ అభివృద్ధి పనులు ఎందుకు జాప్యం జరుగుతున్నాయని డి ఆర్ ఎమ్ ఆరాతీశారు వెంటనే అభివృద్ధి పనులను ప్రారంభించేలా చర్యలు చెప్పట్టి పనులు వేగవంతంగా పూర్తిస్థాయిలో చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డి ఆర్ ఎమ్ రైల్వేస్టేషన్ ను కలియతిరిగి పరిశీలించారు. స్టేషన్లో ఆగిపోయిన గ్రానెట్ బండ పరుపు ను పరిశీలించారు. కాకుండా స్టేషన్ ముందు ప్రహరీ నిర్మాణం చేయక పోవటం, రైల్వేస్టేషన్ సుందరీకరణ పూర్తి కాకపోవడం ను ఆమె పరిశీలించారు. అభివృద్ధి పనులు వేగవంతం పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు డి ఆర్ ఎమ్ డబ్లింగ్ పనుల్లో భాగంగా నలమల్ల కీకారణ్యం లో బోగధ వద్ద నిర్మించనున్న రెండవ సొరంగ మార్గానికి ఆమె భూమి పూజ చేశారు. డి ఆర్ ఎమ్ వెంట పలువురు అధికారులు పాల్గొన్నారు.

## బి.ఆర్. ఆక్స్ ఫర్డ్ స్కూల్‌లో రెడ్ డే కార్యక్రమం





**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

పట్టణంలోని స్థానిక పామూరు రోడ్ లోని బి.ఆర్ ఆక్స్ఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ లో శనివారం రెడ్ డే ప్రోగ్రాం ఘనంగా నిర్వహించారు. బాల బాలికలకు రంగుల యొక్క ప్రాధాన్యతను తెలియజేయడం కోసం ఎరుపుతో తయారు చేయబడిన వివిధ వస్తువులను ఆకర్షనీయంగా తయారుచేసి చూపించారు. విద్యార్థులు వివిధ రకాల ఎరుపు రంగు వస్తువులను తయారు చేసుకొని వచ్చి ప్రదర్శించారు. ఈ సందర్భంగా.. బి.ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు మాట్లాడుతూ ఎరుపు చరిత్ర పూర్వ కళలలో ఉపయోగించిన మొదటి రంగులలో ఒకటని ఎరుపు విజయానికి త్యాగానికి గుర్తని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు బి. నరేంద్రబాబు, పాఠశాల డీన్, ప్రిన్సిపాల్స్ , తదితర ఉపాధ్యాయ సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఐ నియోజకవర్గ కార్యదర్శిగా బి సురేష్ బాబు



**కందుకూరు పెన్ పవర్, జూలై 26:**

కందుకూరు నియోజకవర్గ సిపిఐ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నూతనంగా ఎన్నికైన నియోజకవర్గ కార్యదర్శి బి సురేష్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సహాయ కార్యదర్శిగా పి బాలకోటయ్య కార్యవర్గ సభ్యులుగా కే మురళీకృష్ణ, వై ఆనందమోహన్, ఎన్ రామారావు, సిహెచ్ దుర్గాప్రసాద్, ఎం నరసయ్య, ఓలేటి కల్పన, డి ఆదినారాయణ ఆహ్వానితులుగా మెండా శైలజ లను మహాసభ ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. నియోజకవర్గ కౌన్సిల్ సభ్యులుగా 25 మందిని ఎన్నుకున్నారని సురేష్ బాబు తెలిపారు. ఆగస్టు మూడు నాలుగు ఐదు తేదీల్లో నెల్లూరులో జరగనున్న జిల్లా మహాసభలకు కందుకూరు నియోజకవర్గం నుండి 11 మంది డెలిగేట్ లను ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

## ఏరియా వైద్యశాలకు ఇనుప బార్ టేబుల్ అందజేత

**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

బడుగు చిన నరసింహ సతీమణి ఆదిశేషమ్మ ప్రథమ వర్ధంతి సందర్భంగా కందుకూరు ఏరియా హాస్పిటల్ లో రోగులు సేద తీరేందుకు ఇనుప బారు టేబుల్ బహూకరించారు. అంతేకాకుండా రోగులకు పండ్లు కుటుంబ సభ్యులు అందజేశారు. ఇందులో భాగంగా బడుగు చిన నరసింహ మాట్లాడుతూ గవర్నమెంట్ హాస్పిటల్ ఏమన్నా సహాయ సహకారాలు కావాలంటే మాకు తోచిన విధంగా సహాయం చేస్తామని హాస్పటల్ సిబ్బందికి తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొన్నారు.



# కందుకూరులో కార్గిల్ విజయ్ దివాస్





**కందుకూరు పెన్ పవర్, జూలై 26:**

మేరా యువ భరత్ నెల్లూరు, శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ సంయుక్త ఆధ్వర్యంలో కందుకూరులోని వివేక జూనియర్ కళాశాలలో కార్గిల్ విజయ్ దివాస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా యువజన అధికారి ఏ మహేంద్ర రెడ్డి ,కళాశాల డైరెక్టర్స్ జి. బాల భాస్కరరావు బి.నరేంద్రబాబు, ఐఐటీ క్యాంపస్ ఇంచార్జి షాహుల్ హమీద్ ,శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు సేవారత్న రవ్వా శ్రీనివాసులు, సభ్యులు సి.హెచ్.వెంకట నాగ సాయి పూర్ణ తేజ హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏ. మహేంద్ర రెడ్డి మాట్లాడుతూ 1999లో పాకిస్తాన్తో జరిగిన కార్గిల్ యుద్ధ విజయం గురించి తెలియజేశారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని కలిగి ఉండాలని, భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడుకోవాలని దేశ చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాలని, యువత ప్రతి ఒక్కరూ ఒక సైనికుడి లాగా పనిచేయాలని ప్రతి ఒక్కరూ దేశ అభివృద్ధికి తోడ్పడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమం గురించి బాల భాస్కర రావు, నరేంద్రబాబు, రవ్వా శ్రీనివాసులు మాట్లాడారు. అనంతరం కార్గిల్ విజయ్ దినోత్సవం గురించి విద్యార్థులకు వ్యాసరచన పోటీలు,వక్తృత్వ పోటీలు నిర్వహించి విజేతలకు ప్రముఖుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.

## చినమనగుండంలో 'సుపరిపాలనకు తొలి అడుగు' కార్యక్రమం





**కొనకనమిట్ల పెన్ పవర్ జులై 26**

కొనకనమిట్ల మండలం చినమనగుండం గ్రామంలో శనివారం సుపరిపాలనకు తొలి అడుగు కార్యక్రమం ఘనగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్,ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి,స్థానిక ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం గెలిచిన మొదటి సంవత్సరంలో అమలు చేసిన సంక్షేమ పథకాలను ఇంటింటికీ వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల మాట్లాడుతూ గత ప్రభుత్వం పాలనపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉందని అభివృద్ధిని మాటల్లో మాత్రమే చూపించి ప్రజలను మోసగించిందని విమర్శలు గుప్పించారు. అనంతరం మంత్రి వాసంశెట్టి సుభాష్ మాట్లాడుతూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఐదేళ్ల పాటు ప్రజలను భయపెట్టి పాలన సాగించిందని జగన్ పాలనలో పేదలకు న్యాయం జరగలేదని అన్నారు. ఎంపి మాగుంట మాట్లాడుతూప్రభుత్వ సేవలు గ్రామస్థాయికి చేరేలా ప్రతి సమస్యకు పరిష్కారం కలిగేలా కార్యాచరణ రూపొందిస్తున్నామని త్వరలోనే మార్కాపురం జిల్లా చేస్తామని,అలాగే వెలుగొండ ప్రాజెక్టు 2026 చివరి నాటికి పూర్తి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా గ్రామంలో సిసి రోడ్లు, పైపు లైన్లు కావాలని ఎంపీ మాగుంట దృష్టికి తీసుకెళ్లగా స్పందించిన మాగుంట త్వరలోనే పనులను ప్రారంభించే విధంగా చర్యలు తీసుకుంటానని గ్రామస్తులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బాబురావు,గ్రామ నాయకులు చెన్నకేశవులు,రాహుల్ పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

# ఎస్టీ మహిళలను అక్రమంగా అర్ధరాత్రి పోలీసులు అరెస్టు చేయడం దుర్మార్గం

## బుర్రా మధుసూదన్ యాదవ్



**కందుకూరు పెన్ పవర్, జూలై 26**

కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురం కి చెందిన ముగ్గురు ఎస్టి మహిళలను అర్ధరాత్రి అక్రమంగా అరెస్టు చేయడం చాలా దుర్మార్గమని మాజీ శాసనసభ్యులు, కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఒక ప్రకటనలో అన్నారు. ఎస్టి మహిళలపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలి అన్నారు. పరిశ్రమలకు కూటమి ప్రభుత్వానికి భూములు అవసరమైతే రైతులను ఒప్పించి వాళ్లు ఇస్తే తీసుకోవాలి కానీ ఇలా అరెస్టులు చేసి భయపెట్టి అర్ధరాత్రి పోలీసులను పంపించి చేయించడం తగదు. కరేడు రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం కక్ష పూరిత చర్యలు తారాస్థాయికి చేరుతున్నాయి. కూటమి ప్రభుత్వం ప్రజలను భయభ్రాంతులకు గురిచేసి భూములు కాజేయాలని చూస్తుంది. అరెస్టు చేసిన మహిళలను వెంటనే విడుదల చేయాలని వాళ్ల మీద కేసులు ఏం లేకుండా చేయాలని ఈ అరెస్టును వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు.

# ప్రీస్కూల్ పిల్లలకు ప్రాథమిక విద్య బోధించుటలో అవగాహన కల్పించిన అంగన్వాడి సూపర్వైజర్ ఎం వి ఎస్ పార్వతి

**పామూరు, పెన్ పవర్, జూలై26**

పామూరు మండలంలోని దొడ్డ వెంకటపల్లి (డి.వి. పల్లి) అంగన్వాడీ కేంద్రము నందు జరిగే "ఈ సి సి ఈ డే" కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ఎం .వి .ఎస్ పార్వతి పాల్గొన్నారు. పిల్లల తల్లిదండ్రుల సమక్షంలో ప్రీస్కూలు పిల్లలకు ప్రాథమిక విద్య ఎలా బోధించాలో అవగాహన కల్పించారు. తదుపరి పిల్లల చేత ఆటలు, పాటలు ,కథలు ,రైమ్స్, ప్రదర్శింపజేసిరి. తల్లుల నుద్దేశించి పార్వతి మాట్లాడుతూ పిల్లల ప్రారంభ దశలో వారి అభివృద్ధికి అవసరమైన సంరక్షణ మరియు విద్య గురించి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడమే ఈరోజుప్రాముఖ్యతని , గ్రామంలోని మూడు నుండి ఆరు సంవత్సరముల వయస్సు గల పిల్లలందరినీ అంగన్వాడీ కేంద్రానికి పంపాలని ,ఇక్కడ ప్రీస్కూల్ విద్యతోపాటు పోషకాహారము మరియు ఆరోగ్య సంరక్షణ అందిస్తారని , ప్రైవేట్ స్కూళ్లకు కు పంపకుండా ఉండాలని కోరారు. తదుపరి తల్లులు ,పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించిరి. గర్భవతులు, బాలింతలు ,పిల్లలు కు ఎఫ్ఆర్ఎస్ ద్వారా మాత్రమే టి హెచ్ ఆర్ పంపిణీ జరుగుతుందని అందువలన మీరందరూ ఆధార్,ఈ కేవైసీ చేయించుకోవాలని, బాలికలందరిని చదివించాలని, బాల్యవివాహాలు చేయవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సర్పంచ్ సిహెచ్. రత్తమ్మ , ఉపాధ్యాయురాలు నారాయణమ్మ, కార్యకర్తలు ఫణి కుమారి, రజియా బేగం, సహాయకురాలు మల్లేశ్వరి, గ్రామంలోని తల్లులు, పిల్లలు, పెద్దలు పాల్గొన్నారు.



On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com

# బెల్లంకొండ హైస్కూల్లో విద్యార్థులకు తప్పని తిప్పలు

**గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గ్రౌండ్లో భారీగా వరద నీరు**

**తరగతి గదిలోకి వెళ్ళుటకు విద్యార్థులకు తిప్పలు**

**అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా చర్యలు శూన్యం**





**బెల్లంకొండ జులై 26 పెన్ పవర్**

బెల్లంకొండ మండలంలో గత రాత్రి కురిసిన భారీ వర్షాలకు వాగులు వంకలు పొంగిపొర్లింది విస్తారంగా వర్షాలు కురవడంతో బెల్లంకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల గ్రౌండ్లో వరద నీరు చేరి విద్యార్థులు తరగతి గదిలోకి వెళ్ళడానికి తీవ్ర గా శ్రమించాల్సివస్తుంది ఆడుకోవటానికి గ్రౌండ్లో వరద నీరు ఉండడంతో విద్యార్థులు తరగతి గదులుకే పరిమితమయ్యారు బయటికి వస్తే లోపలికి వెళ్లలేము లోపలికి వెళ్తే బయటకు రాలేము అంటూ విద్యార్థులు ఇబ్బందులు గురవుతున్నారు విద్యార్థులు అనారోగ్యానికి కూడా గురవటం ఆపై విద్యార్థులు స్కూల్ కి సెలవు పెట్టడం జరగడం మామూలు అయిపోయింది కానీ అధికారులు మాత్రం ఆ వర్షపు నీరు పోయే మార్గాన్ని ఇప్పటికీ చూపకపోవడం పట్టీ పట్టనట్టు వ్యవహరించడం తల్లిదండ్రులు అగ్రహానికి లోనవుతున్నారు ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

## త్వరలోనే శివాలయం గుడి పునఃనిర్మాణ పనులు ప్రారంభం

**కమిటీ సభ్యులతో కలిసి గుడిని పరిశీలించిన ఎమ్మెల్యే నరేంద్ర వర్మ**







**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 26**

బాపట్ల పట్టణంలో పునఃనిర్మాణం అవుతున్న శివాలయాన్ని బాపట్ల నియోజకవర్గ శాసన సభ్యులు వేగేశన నరేంద్ర వర్మ కమిటీ సభ్యులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నరేంద్ర వర్మ మాట్లాడుతు అతి త్వరలోనే ప్రభుత్వం మరియు దాతల సహకారం తో నిర్మాణ పనులు చేపడతామని తెలియచేసారు మళ్ళీ నిర్మాణ పనులు తిరిగి మొదలు పెట్టి త్వరితిగతిన నిర్మాణం పూర్తి అయ్యేలే కార్యాచరణ సిద్ధం చేస్తున్నాము అని అన్నారు. అదే విధంగా ఆసక్తి గల భక్తులు తోచినంత విరాళం అందచేసి పునః నిర్మాణం పనులలో భాగస్వాములు కావాలి అని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో కళ్ళం హరినాథ్ రెడ్డి, టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి శ్రీనివాసరావు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

# విద్య అనేది హక్కా వ్యాపారమా. లేక బందిపోట్ల దోపిడీనా....

**కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ - ఫీజులు, బుక్స్ పేరుతో తల్లిదండ్రులపై భారాల మోత..**

**ఫీజుల పేరుతో లక్షలు - ధరలు చూపకుండా ఒత్తిడి:**

**జిల్లా విద్యా శాఖ నిశ్శబ్దం - సీరియస్ విచారణ అవసరం:**

**తల్లి తండ్రుల ఆవేదన.....**




**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలో అన్ని వ్యాపారమే, నరసరావుపేట లోని కొన్ని కార్పొరేట్ స్థాయి ప్రైవేట్ స్కూల్స్ పేరున్న విద్యాప్రతిష్ఠల వెనుక, వేలల్లో ఫీజులు, వందలలో పుస్తకాల వ్యాపారంతో తల్లిదండ్రులను మోసం చేస్తున్న నిజాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. ఫీజుల పేరుతో లక్షలు - ధరలు చూపకుండా ఒత్తిడిచేస్తున్నారని కొందరు తల్లులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎల్కేజీ నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్ ఫీజు, ట్యూషన్ ఫీజు, టర్మ్ ఫీజు, లాబ్ ఫీజు, యూనిఫారమ్, ట్రాన్స్‌పోర్ట్, డెవలప్‌మెంట్ ఛార్జెస్ వంటి విభిన్న పేర్లతో ప్రతి విద్యార్థిపై సంవత్సరానికి రూ 40,వేల నుంచి రూ 1,20 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తల్లిదండ్రుల సమాఖ్య ఆరోపిస్తున్నారు. పుస్తకాల మాఫియా - ఒక్క బుక్ సెట్స్ రూ.3500 - రూ.6000 వరకు వాసులు చేస్తున్నారు అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తదుపరి సమస్య పాఠ్య పుస్తకాలపై. స్కూల్ వాళ్లు సెలెక్ట్ చేసిన ప్రైవేట్ పబ్లిషర్స్ పుస్తకాలే తప్పనిసరి చేస్తూ, వాటిని ఒకే ఒక బుక్ స్టోర్ ద్వారా కొనాలని ఒత్తిడి చేస్తున్నారని ఆరోపిస్తున్నారు. మార్కెట్‌లో లభించే సాధారణ పుస్తకాలు వాడకుండా, ప్రత్యేక ప్రింటెడ్ వర్క్‌బుక్స్, యాక్టివిటీ బుక్స్ పేరుతో అధిక ధరలకు అమ్ముతున్నారు. మా పిల్లల చదువు కోసం మేము ఎంతైనా కష్టపడతాం. కానీ స్కూల్ వసూలు చేసే ఫీజులు, బుక్స్ ఖర్చులు మన స్థితికి మించిపోయాయి. గవర్నమెంట్ ఏం చేస్తోంది? అని స్థానిక తల్లి తండ్రులు ప్రశ్నించారు. ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ విద్యను కమర్షియల్ చేసాయి. పిల్లల భవిష్యత్తు పేరిట కోట్లలో టర్నోవర్ చేస్తున్నారు. ఇది భయంకర పరిస్థితి. దీనిపై ప్రజల్లో చైతన్యం రావాలి అని విద్య సంఘాలు డిమేండ్ చేస్తున్నారు. తల్లిదండ్రుల ఫిర్యాదుల ప్రకారం (డిఈఓ) కార్యాలయానికి పలు ఫిర్యాదులు అందినప్పటికీ ఇప్పటి వరకు చర్యలు లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఫీజుల నియంత్రణ, బుక్స్ ధరల నియంత్రణకు జిల్లా స్థాయిలో కమిటీ వేయాలని తల్లి తండ్రులు మరియు విద్య సంఘాలు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థులపై ప్రభావం - చదువు కన్నా చెల్లింపుల టెన్షన్ ఎక్కువ: ఫీజులు, బుక్స్, యూనిఫారమ్, రికర్నింగ్ ఛార్జలతో తల్లిదండ్రులు అప్పులు చేస్తూ పిల్లలను స్కూల్‌కు పంపుతున్నారు. విద్యార్థులపై మానసిక ఒత్తిడి పెరిగే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన చెందుతున్నారు. నరసరావుపేట ప్రాంతంలోని కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్స్ తల్లిదండ్రుల ఆశయాలను క్యాష్ చేస్తూ విద్యను వ్యాపార సాధనంగా మార్చాయి. ప్రభుత్వం, విద్యా శాఖ, ప్రజా ప్రతినిధులు చలించకపోతే, ఇది సామాజిక అసమానతల తలుపులు తెరుస్తుంది. విద్య సౌలభ్యం కావాలి గానీ, సామాన్యుడి ఊపిరి పీల్చే భారం కాకూడదు. విద్యను అమ్మకూడదు... విద్యార్థుల భవిష్యత్తుతో ఆడుకోవద్దని తక్షణమే అధికారులు స్పందించి తాగు విచారణ జరిపి తల్లిదండ్రులు భారాన్ని తగ్గించాలని వేడుకుంటున్నారు. ఉన్నత అధికారులు ఈ విషయంపై వీలైనంత త్వరగా విచారణ జరిపి తల్లితండ్రులకు పిల్లల భవిష్యత్తుకు తగిన న్యాయం చేయవలసిందిగా కొందరు తల్లితండ్రులు కోరుకుంటున్నారు.



# సర్వం ఇన్చార్జిల పర్వం

**బెల్లంకొండ మండల వ్యాప్తంగా వివిధ సచివాలయంలో ఇన్చార్జులు**

**పూర్తిస్థాయి సేవలు అందించలేకపోతున్నారు వైనం**

**పని భారంతో ఆందోళన వ్యక్తం చేస్తున్న సచివాలయ కార్యదర్శులు**

**బెల్లంకొండ జులై 26 పెన్ పవర్**

బెల్లంకొండ మండల వ్యాప్తంగా న్యూ చిట్యాల . వన్నాయపాలెం . చంద్రాజుపాలెం . మాచే పాలెం వివిధ సచివాలయాల్లో ఇన్చార్జిలతో కాలం గడుపుతున్న వైనం వర్షాకాలం మొదలవడంతో రైతులు వివిధ పనుల నిమిత్తం సచివాలయాలకు రావడం అక్కడ సంబంధించిన సెక్రటరీలు లేకపోవడం వారు వెనుతిరిగి వెళ్ళటం మామూలు అయిపోయింది సెక్రటరీలకు ఇన్చార్జిల భారం ఎక్కువ అవటం వివిధ రకాల పౌరసేవలు సచివాలయాల ద్వారా అందిం చాలని ప్రభుత్వం నిర్ణయించినా ఇప్పటికి అందులో పూర్తిస్థాయి సెక్రటరీలు కూడా అందుబాటులోకి రాలేదు. రెవెన్యూ, పౌరసరఫరాలు, పంచాయతీ రాజ్, పరిశ్రమలు, వ్యవసాయ అనుబంధ శా ఖలు, మునిసిపల్, విద్యుత్, వైద్యం వంటి కిందిస్థాయి అధికారులకు సెక్రటరీలు పర్యవేక్షణ జరుగుతున్న నేపథ్యంలో పంచాయతీ సెక్రటరీలు ఏ సచివాలయానికి వెళ్లాలో దిక్కుతోచని పరిస్థితి.ఉదయం 6 గంటలకే వారికి కేటాయించిన గ్రామాల్లోకి వెళ్లి పారిశుధ్య పనులు పర్యవేక్షించడం తిరిగి ఇన్చార్జిగా నియమించిన గ్రామానికి వెళ్లి అక్కడ కూడా గ్రామాల్లోని పారిశుద్ధ్య పనులు పరిశీలించటం 10 గంటలకు సచివాలయాలకు వెళ్ళవలసి వస్తుంది పని భారం ఎక్కువ అవటం వివిధ సెక్రటరీలు అనారోగ్యానికి గురవటం వారు కూడా సెలవు పై వెళ్ళిపోవడం జరుగుతుంది బెల్లంకొండ మండలం నుండి వివిధ మండలాలకు బదిలీలపై వెళ్ళినప్పటికీ ఈ మండలానికి ఇప్పటివరకు ఉన్నతాధికారులు గ్రామ సచివాలయం సిబ్బందిని నియమించకపోవడం మండలంలోని ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు ఇప్పటివరకు మండలంలోని అన్ని సచివాలయాల్లో అరా కోర సిబ్బందితోనే రైతులకు అర్జీ దారులకు సేవలందిస్తున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బెల్లంకొండ మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామ సచివాలయాల్లో పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి మండలంలోని ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండేలాగా చర్యలు తీసుకోవాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# సంపన్నులు మానవతా ధృక్పథంతో పీ-4లో భాగస్వాములు కావాలి

**పేదల్ని ఆర్థికంగా స్థితిమంతుల్ని చేయాలన్న ముఖ్యమంత్రి ఆశయానికి సహకరించాలి**

**గత పాలకుల విధ్వంసంతో దెబ్బతిన్న రాష్ట్రాన్ని చంద్రబాబు ఏడాదిలో గాడిలో పెట్టారు**

**త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేస్తుంది : ప్రత్తిపాటి**

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 26**

చిలకలూరిపేట: ముఖ్యమంత్రి మానసపుత్రిక పీ-4 పథకం... పేదల్ని ఆర్థికంగా స్థితిమంతుల్ని చేయాలన్న ధృడ చిత్తంతోనే ఆయన మార్గదర్శుల సేవల్ని కోరుతున్నారని, సంపన్నులు మానవతా ధృక్పథంతో పేదలసేవలో భాగస్వాములు కావాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని 25, 26, 27, 28,29 వార్డుల్లో ఆయన సుపరిపాలనలో తొలి అడుగు : ఇంటింటికీ తెలుగుదేశంలో పాల్గొన్నారు. ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్న ప్రత్తిపాటి.. ప్రాధాన్యత క్రమంలో ప్రజల ఆకాంక్షలు నెరవేర్చడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత పాలకుల విధ్వంసానికి గురైన రాష్ట్రాన్ని చంద్రబాబు ఏడాదిలో గాడిలోపెట్టారు... భవిష్యత్ లో అభివృద్ధి దిశగా పరుగులు పెట్టిస్తారు. గత పాలకుల విధ్వంసంతో కోలుకోలేని విధంగా దెబ్బతిన్న రాష్ట్రాన్ని ఏడాదిలో చంద్రబాబు గట్టెక్కించారని, ఇంకా అభివృద్ధి దిశగా పరుగులు పెట్టించే దిశగా పాలన సాగిస్తున్నారని ప్రత్తిపాటి చెప్పారు. త్వరలోనే ప్రభుత్వం కొత్త పింఛన్లు మంజూరు చేయనుందన్న ప్రత్తిపాటి.. భర్తల్ని పోగొట్టుకున్న ప్రతి వితంతువుకి పింఛన్ అందుతుందన్నారు. ఆగస్ట్ 15 నుంచి ప్రారంభమయ్యే ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని ప్రత్తిపాటి సూచించారు. యువతకు ఉపాధే లక్ష్యంగా పలుకంపెనీలతో ఒప్పందాలు.. పెట్టుబడులు సాధన దిశగా ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకుంటోందన్నారు. త్వరలోనే నిరుద్యోగ యువతకు నెలవారీ భృతి అందించనుందన్నారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే ఎస్సీ, ఎస్టీ యువతకు ఇప్పటికే ప్రభుత్వం ఉచిత శిక్షణను అందిస్తోందన్నారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను స్వీకరించిన ప్రత్తిపాటి.. అక్కడే అధికారులతో మాట్లాడి.. వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కారమయ్యేలా చూడాలని ఆదేశించారు. వర్షాకాలంలో అంటువ్యాధులు, రోగాలు ప్రబలకుండా వార్డుల్లో క్రమం తప్పకుండా శానిటైజేషన్ చర్యలు చేపట్టాలన్నారు. మురుగునీరు, వర్షపు నీరు రోడ్లపైకి చేరకుండా ఎప్పటికప్పుడు కాలువలు శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందిని ఆదేశించారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీపీ కరీముల్లా, పిల్లి కోటి, మున్సిపల్ కమిషనర్ పతి శ్రీహరి బాబు, , పఠాన్ సమాధ్ ఖాన్, జవ్వాజి మధన్ మోహన్, మద్దుమలా రవి, కందుల రమణ, మద్దిబోయిన శివ, మురకొండ మల్లిబాబు, ముల్లా కరిముల్లా, కొత్త కోటేశ్వరరావు, బేరింగ్ మౌలాలి, మున్సిపల్ కౌన్సిలర్లు, వార్డు ప్రెసిడెంట్ సెక్రటరీలు, తెలుగు మహిళ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.









# మిషన్ గ్రీన్ గుంటూరు లోగో డిజైన్లకు జిఎంసి ఆహ్వానం...

కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, జులై 26**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఈ సీజన్ లో దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటే లక్ష్యంతో వార్డ్ లవారీగా కార్యాచరణ సిద్దం చేసుకొని చర్యలు తీసుకుంటున్నామని, స్వచ్ఛ గుంటూరు - క్లీన్ గుంటూరు కాన్సెప్ట్ లో మిషన్ గ్రీన్ గుంటూరు నినాదంతో లోగో డిజైన్ల కోసం నగర ప్రజలు, స్టేక్ హోల్డర్స్, విద్యార్ధులు, వివిధ సంస్థల నుండి డిజైన్లను ఆహ్వానిస్తున్నామని, బెస్ట్ డిజైన్ గా ఎంపికైన డిజైనర్ కు నగదు బహుమతి, ప్రశంసా పత్రాన్ని అందిస్తామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మిషన్ గ్రీన్ గుంటూరుని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఆకర్షణీయమైన డిజైన్ తో కూడిన లోగో కోసం ప్రజలు, విద్యార్ధులు, స్టేక్ హోల్డర్స్ నుండి డిజైన్ లు ఆహ్వానిస్తున్నామన్నారు. ఆసక్తి కల్గిన వారు తాము రూపొందించిన లోగో డిజైన్ ను సెల్ఫ్ డిక్లరేషన్, పేరు, ఫోన్ నంబర్ వంటి వివరాలతో ఆగస్ట్ 15వ తేదీలోపు జిఎంసి వాట్సఅప్ నం. 9849908391 కు లేదా జిఎంసి మెయిల్ ఐడికి పంపవచ్చని తెలిపారు.

# అగ్నిప్రమాద బాధితులకు అండగా నిలిచిన, విన్నకోట సురేష్



**పెన్ పవర్ బ్యూరో బాపట్ల జులై 26**

బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం గణపవరం పంచాయతీ పరిధిలోని ఉర్లమ్మ ఎస్టీ కాలనీలో ఇటీవల అగ్నిప్రమాదానికి గురై పూరి గుడిసెను కోల్పోయిన నిరుపేద గిరిజన దంపతులు నక్కా కోటయ్య, ఉర్లమ్మలకు, జనసేన పార్టీ అండగా నిలిచింది. జనసేన పార్టీ బాపట్ల నియోజకవర్గం నాయకులు విన్నకోట సురేష్ శుక్రవారం సంఘటనా స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించి, పార్టీ తరపున ఆర్థిక, వస్తు రూపంలో సహాయం అందజేశారు. ప్రమాదవశాత్తు దగ్ధమైన గృహాన్ని పరిశీలించిన విన్నకోట సురేష్, బాధితులకు రూ. 16,000 నగదుతో పాటు, మినీ గ్యాస్ సిలిండర్‌తో కూడిన స్టవ్, వంటపాత్రలు, బియ్యం, నిత్యవసర సరుకులు, దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన నక్కా కోటయ్య, ఉర్లమ్మ, దంపతులను ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని, అలాగే స్వచ్ఛంద సంస్థలు కూడా వారికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ కర్లపాలెం మండలం అధ్యక్షుడు, మార్కెట్ యార్డ్ కమిటీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, ఉపాధ్యక్షుడు చిలకల సురేంద్ర, జనసేన నాయకులు తిరుమలశెట్టి దయాసాగర్, కారుమూరి ఆంజనేష్, గరిగంటి శ్రీనివాస్ రావు, రాంబాబు, సురినేని రాజేష్, గురాల రామారావు, తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షురాలు ఇనగంటి సునీత, జనసేన, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఆర్డీఓ కార్యాలయ పునఃనిర్మాణానికి శంకుస్థాపన చేసిన జిల్లా కలెక్టర్ పి. అరుణ్





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

నరసరావుపేట పట్టణంలో రెవెన్యూ డివిజనల్ అధికారి (ఆర్డీఓ) వారి కార్యాలయం పునఃనిర్మాణ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పల్నాడు జిల్లా కలెక్టర్ పి. అరుణ్ బాబు హాజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజలకు సమర్థవంతమైన రెవెన్యూ సేవలు అందించేందుకు సరికొత్త మౌలిక వసతులతో కూడిన కార్యాలయం నిర్మాణం అవసరమైందన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని, పారదర్శకంగా సేవలందించడమే ఈ కార్యాలయ పునఃనిర్మాణ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. కార్యాలయం నిర్మాణం పూర్తి అయితే ప్రజలకు మరింత వేగవంతమైన సేవలు అందించే దిశగా ఇది ఒక కీలక మైలురాయిగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా రెవెన్యూ అధికారులు, ఆర్డీవో కార్యాలయం సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

# ఘనంగా నిర్వహించిన న్యాయవాదుల సదస్సు....

## వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో...

**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి జులై 26**

నరసరావుపేట లో న్యాయవాదుల సదస్సు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పీఏసీ మెంబర్, వినుకొండ మాజీ శాసనసభ్యులు శ్రీ బొల్లా బ్రహ్మనాయుడు హాజరై, న్యాయవాదులతో సన్నిహితంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, మాజీ మంత్రివర్యులు విడుదల రజినీ, సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్త గజ్జల భార్గవ్ సుధీర్ రెడ్డి, లీగల్ సెల్ నాయకురాలు మాధవి, మరియు జిల్లాలోని అన్ని నియోజకవర్గాలకు చెందిన లీగల్ సెల్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాదులు పాల్గొని సభను విజయవంతం చేశారు. అనంతరం పల్నాడు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ శాసనసభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల మీద, నాయకుల మీద కేసులు ఏ విధంగా పెట్టాలో, ఏ ఏ సెక్షన్లు బనాయించాలో, రిమాండ్ రిపోర్టు ఎలా తయారు చేయాలో కూడా తెలుగుదేశం పార్టీ సెంట్రల్ ఆఫీస్ నుంచి పోలీసులకు సమాచారం ఇస్తున్నారని, ఈ రాష్ట్రంలో అన్ని జిల్లాల కంటే పలనాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అత్యధికంగా రాజకీయపరమైన కేసులు ఎదుర్కొంటున్నారని, ప్రస్తుత పరిస్థితుల్లో లీగల్ సెల్ అవసరం ఎంతో ఉందని, వారు కూడా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



నాయకులు మరియు కార్యకర్తలపై ఎక్కడైనా కేసులు బనాయించిన వెంటనే సత్వరమే స్పందించి న్యాయ సహాయం అందిస్తున్నారని, అవసరమైతే పోలీస్ స్టేషనులకు సైతం వెళుతున్నారని, రాష్ట్రస్థాయిలో మనోహర్ రెడ్డి, జిల్లా స్థాయిలో మాధవి ఎంతో చక్కగా పనిచేస్తున్నారని, కేసులు ఎదుర్కొంటున్న కార్యకర్తలకు న్యాయ సహాయం అందిస్తున్నారని, ప్రస్తుత రాజకీయాల్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి న్యాయవాదుల అవసరం ఎంతో ఉందని, వారి సేవలను వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఉపయోగించుకోవాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తప్పకుండా విజయం సాధిస్తుందని తిరిగి వైఎస్



జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అవుతారని చెబుతూ, ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంటూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఉచితంగా సేవలందిస్తూ తమ విలువైన కాలాన్ని వెచ్చిస్తున్న న్యాయవాదులను గుర్తుపెట్టుకుని, భవిష్యత్తులో వారికి పార్టీ లోను మరియు ప్రభుత్వం లోను సముచితమైన గౌరవ స్థానాన్ని కల్పిస్తామని చెప్పారు. పార్టీ కార్యక్రమాలు, ప్రజాసేవా అంశాలపై న్యాయవాదుల పాత్ర, న్యాయ రంగ అభివృద్ధి మీద గౌరవనీయులంతా తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. పార్టీ బలోపేతానికి న్యాయవాదుల భాగస్వామ్యం ముఖ్యమని, వారి సేవలు అపారమని నేతలు పేర్కొన్నారు. రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ లీగల్ అధ్యక్షులు మనోహర్ రెడ్డి తో సంప్రదించి పల్నాడు జిల్లా లీగల్ టీం సభ్యులతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వైయస్ జగన్మోహన్ రెడ్డితో సాధ్యమైనంత త్వరలో సమావేశం ఏర్పాటు చేయిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు లాయర్లు తదితరులు పాల్గొన్నారు.

# సబ్ జైలుకు అన్ని వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం...





**మచిలీపట్నం (పెన్ పవర్) జులై 26:**

మంత్రి కొల్లు రవీంద్రకు 45వ డివిజన్ ప్రజలు ప్రజా దర్బార్లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు సబ్ జైలు కు డ్రైనేజీ లేని కారణంగా చుట్టుపక్కల ప్రజలు ఇబ్బందులు పడుతున్నందున సబ్ జైలుకు డ్రైనేజీ ను వెంటనే వేయించాలని స్థానిక ప్రజలు కోరినందున సబ్ జైలు నుండి మురుగుపోయేందుకు డ్రైనేజీ కోసం సబ్ జైల్ సూపరిండెంట్, పి. రమేష్ పర్యవేక్షణలో సబ్ జైలు వద్దకు శనివారం వెళ్లి పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్, 45వ డివిజన్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్, పి. వి. ఫణి కుమార్ లు డ్రైనేజీకి ఎస్టిమేషన్లు వేయించుటకు గాను పరిశీలించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, గొర్రెపాటి గోపీచంద్ మాట్లాడుతూ.. సబ్ జైలుకు డ్రైనేజీ వ్యవస్థ లేని కారణంగా 45వ డివిజన్ లోని చుట్టు ప్రక్కల ప్రజలు ప్రతినిత్యం వాడే మురుగునీరు సబ్ జైలు నుండి బయటకు పోక దుర్వాసన, దోమలతో తీవ్ర ఇబ్బందులు స్థానిక ప్రజలు పడుతున్నారని మంత్రి కొల్లు రవీంద్ర కు ప్రజాదర్బార్ లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు పరిశీలించడానికి రావడం జరిగింది అన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల సబ్ జైలుకు డ్రైనేజీ వ్యవస్థ లేదని, పక్కనే ఆర్టీసీ బస్టాండ్ ఉండటంతో ఎటు నుంచి డ్రైనేజీ వేస్తే సబ్ జైలుకు బాగుంటుందో పరిశీలించడానికి ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు వారి సహాయాన్ని కూడా ఆర్టీసీ ద్వారా అందించడానికి విచ్చేశారు అన్నారు. సబ్ జైలుకు మంత్రి కొల్లు రవీంద్ర సారథ్యంలో డ్రైనేజీ, రోడ్డు అన్ని వసతులు కల్పించే విధంగా మంత్రి కొల్లు రవీంద్ర కృషి చేస్తున్నారు అన్నారు. కూటమి ప్రభుత్వం సారథ్యంలో సబ్ జైలుకు అవసరమైన సౌకర్యా లు అన్ని మంత్రి కొల్లు రవీంద్ర కల్పిస్తారు అన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించే ప్రయత్నంలో భాగంగా,అధికారులు విస్తృతంగా తనిఖీలు...



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, జూలై 26**

నిషేధిత ప్లాస్టిక్ నిరోధానికి సిఏం సి ఏర్పాటు చేసిన మున్సిపల్ సిబ్బంది శనివారం నాడు ఒకటవ డివిజన్ లో విస్తృత తనిఖీలు చేపట్టారు. చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు ఆదేశాల మేరకు ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సి. హెచ్. రమణారావు ఆధ్వర్యంలో జరిగిన విస్తృత తనిఖీలు. ఈ తనిఖీల్లో నిషేధిత ప్లాస్టిక్ వస్తువులు (సింగిల్ యూజ్ ప్లాస్టిక్ కవర్లు, బాక్సులు, గ్లాసులు మొదలైనవి)స్వాధీనం పరుచుకు న్నారు. ప్రధాన వాణిజ్య ప్రాంతాలు,మార్కెట్లు, రెస్టారెంట్లు మరియు దుకాణా లపై ప్రత్యేక బృందాలు దాడులు చేశాయి. ప్లాస్టిక్ కవర్లు, డిస్పోజబుల్ ప్లేట్లు, కప్పులు వంటి నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకంపై అధికారులు నిశితంగా పరిశీలించారు. ఈ తనిఖీలలో,అనేక దుకాణాలు మరియు వ్యాపార సంస్థలు నిషేధిత ప్లాస్టిక్‌ను ఉపయోగిస్తున్నట్లు గుర్తించారు. వీటిలో కొన్నింటికి భారీ జరిమానాలు విధించగా, మరికొన్నింటికి హెచ్చరికలు జారీ చేశారు. ముఖ్యంగా చిన్నపాటి కిరాణా దుకాణాలు, పండ్ల విక్రయదారులు మరియు వీధి వ్యాపా రులు ఇంకా ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా మానుకోలేదని అధికారులు గుర్తించారు.

**పర్యావరణ పరిరక్షణకు ప్లాస్టిక్ నిరోధం చాలా ముఖ్యం...**

పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిర్మూలించే వరకు మా తనిఖీలు కొనసాగుతాయి. ప్రజలు మరియు వ్యాపారులు ప్లాస్టిక్‌కు బదులుగా పునర్వి నియోగపరచదగిన వస్తువులను ఉపయోగించాలని మేము కోరుతున్నాము" అని పట్టణ పురపాలక సంస్థ కమిషనర్ ఒక ప్రకటనలో తెలిపారు. గత కొద్ది నెలలుగా ప్లాస్టిక్ నిరోధక చట్టాలను కఠినతరం చేసినప్పటికీ,పట్టణంలో ప్లాస్టిక్ వాడకం ఇంకా పెద్ద సమస్యగానే ఉంది. ఈ విస్తృత తనిఖీల ద్వారా ప్లాస్టిక్ వాడకాన్ని గణనీయంగా తగ్గించవచ్చని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి తనిఖీలు కొనసాగుతాయని మరియు నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని శానటరి ఇనస్పెక్టర్ సి. హెచ్. రమణరావు స్పష్టం చేశారు.

# చేనేత ఉద్యమ సూరీడు 'ప్రగడ కోటయ్య'

చీరాలలో ఘనంగా ప్రజాబందు ప్రగాఢ కోటయ్య జయంతి.

ప్రగాఢ కోటయ్య చిత్రపటానికి పూలమాలలువేసి ఘనంగా నివాళుర్పించినా ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య .

**చీరాల,పెన్ పవర్,జులై 26**

చేనేత రంగం పరిరక్షణ కోసం అహర్నిశలు ఆరాటపడి ఉద్యమ భావజాలంతో చేనేత రంగాన్ని నూతన పుంతలు తొక్కించిన ఘనత స్వర్గీయ 'ప్రగడ కోటయ్య' కై దక్కుతుందని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య అన్నారు. శనివారం ప్రజాబంధు పగడ కోటయ్య జయంతి సందర్భంగా చీరాల మున్సిపల్ కార్యాలయంలో పగడ కోటయ్య జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు .కార్యక్రమంలో భాగంగా పగడ కోటయ్య చిత్రపటానికి స్థానిక ఎమ్మెల్యే కొండయ్య ,మున్సిపల్ చేర్మెన్ మించాల సాంబశివరావు,వైస్ చేర్మెన్ పొత్తూరి సుబ్బయ్య పలువురు కౌన్సిల్ సభ్యులు పూలమాలలు వేసి ఘూనా నివాళ్లర్పించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే కొండయ్య మాట్లాడుతూ పగడ కోటయ్య కేవలం చేనేత రంగ అబివృదికై గాక రైతాంగ , బడుగుబలహీన వర్గాల అభ్యునతకి అహర్నిశలు కృషి చేశారన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి సరసమైన ధరలకు నూలు అందించాలనే ఉద్దేశంతో 11 చోట్ల సహకార నూలు మిల్లులు స్థాపించిన విషయాన్నిఎమ్మెల్యే కొండయ్య ఈసందర్భంగా ప్రత్యేకంగా గుర్తుచేశారు . స్థాపింపచేశారన్నారు. జీవితాంతం బడుగు బలహీనవర్గాల అభ్యున్నతికి అవిశ్రాంత పోరాటం చేసిన ప్రగడ కోటయ్య ,,, చేనేత రంగ అభ్యున్నతికి స్ఫూర్తి ప్రదాతగా నిలిచారన్నారు .నాటికీ,నేటికీ వ్యక్తిగతంగానూ ,రాజకీయంగానూ అయన స్ఫూర్తితో



ముందుకుసాగుతామన్నారు .ప్రజాబంధు ప్రగడ కోటయ్య ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం చెరుకూరి తిరపతిరావు





**పెన్ పవర్, గుంటూరు, జులై 26**

గుంటూరు హిందూ కాలేజ్ సెంటర్ వద్దగల అమర జవానుల స్మారక చిహ్నం వద్ద, బిజెపి గుంటూరు జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరపతిరావు జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణశీల ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీస్ సూపర్నెంట్ ఆనందరావు, క్యాంటీన్ మేనేజర్ శంకరయ్య, జిల్లా సైనిక్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి, మాజీ సైనికుడు తోట శ్రీనివాసరావు అనేకమంది మాజీ సైనికులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చెరుకూరి తిరుపతిరావు మాట్లాడుతూ కార్గిల్ యుద్ధంలో అసువులు బాసిన అమరవీరులకు నివాళులర్పించాము 1999 జూలై 26 అటల్ బిహారీ వాజపేయి నేతృత్వంలో భారత వీర సైనికులు తమ త్యాగాలతో, పాకిస్తాన్ ను ఓడించి మువ్వన్నెల జెండా ఎగురవేసిన రోజు మన సైనికుల వీరోచిత పోరాటంతో విజయం సాధించిన జూలై 26ను మనందరం కార్గిల్ విజయ దినోత్సవంగా జరుపుకుంటున్నాం. 1998-1999 పాకిస్తాన్ఞ భారతదేశం మధ్య జరిగిన యుద్ధంలో 527 మంది సైనికులు అమరులవ్వగా వారి త్యాగాలకు ప్రతీకగా వారికి ఈరోజు నివాళులు అర్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో జిల్లా ప్రధానకార్యదర్శులు తోట శ్రీనివాసరావు, బజరంగ్ రామకృష్ణ, దేసు సత్యనారాయణ ఈదర శ్రీనివాసరెడ్డి, కుమార్ గౌడ్, సురేష్, సాధు రామకృష్ణ, జితేంద్ర గుప్తా, సురేష్ జైన్, కుద్దూస్, రఫీ, తరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# జడ్పీ పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ఆధునీకరణ

**భట్టిప్రోలు, పెన్ పవర్ జూలై,26**

భట్టిప్రోలు మండలం వెల్లటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నూతనంగా సైన్స్ ల్యాబ్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కే అరుణ కుమారి శనివారం ప్రారంభోత్సవం చేసినట్లు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు నక్క వెంకటేశ్వర్లు,బేబీ, శ్రీనివాసరావు,కిషోర్ లు తెలిపారు. హెచ్ఎం మాట్లాడుతూ సైన్స్ ల్యాబ్ విద్యార్థిని, విద్యార్థులను భావిశాస్త్ర వేత్తలుగా తయారు చేయడానికి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని ఆ లవరచ్చు కోవడానికి దోహదం చేస్తుందని అన్నారు."ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుర్రం మురళీమోహన్, ఎస్టేట్ బాబు,శివరామకృష్ణ, వెంకటస్వామి. తదితరులున్నారు.





# తిరుపతిలో 'కింగ్ డమ్' ఈవెంట్.. విజయ్ దేవరకొండకు నిరసన సెగ



**హైదరాబాద్ పెన్ పవర్:** టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ , భాగ్యశ్రీ బోర్సే ప్రధాన పాత్రలో తెరకెక్కిన చిత్రం 'కింగ్ డమ్' . పాన్ ఇండియా మూవీగా జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇందులో భాగంగా తిరుపతిలో ఈరోజు ( జూలై 26, 2025 ) భారీ ఈవెంట్ ను మూవీ మేకర్స్ సిద్ధం చేశారు. అయితే విజయ్ కు ఊహించని పరిణామం ఎదురైంది. గిరిజన సంఘాల నుంచి నిరసన సెగ తగిలింది.గతంలో విజయ్ దేవరకొండ ఓ కార్యక్రమంలో గిరిజనులను ఉద్దేశించిన చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గిరిజన సంఘాలు ఆందోళనకు దిగాయి. తమ ఆత్మగౌరవాన్ని దెబ్బతీసేలా చేసిన వ్యాఖ్యలకు విజయ్ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. గిరిజనులను ఉగ్రవాదులతో పోల్చి మాట్లాడడం తగని హెచ్చరించారు. ఆయన వ్యాఖ్యలు బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు.

మరో ఐదు రోజుల్లో సినిమా విడుదలవుతున్న నేపథ్యంలో తిరుపతిలో భారీ ఈవెంట్ ను మూవీ మేకర్స్ ఏర్పాటు చేశారు. ఈ వేదిక మీద నుంచే 'కింగ్ డమ్' ట్రైలర్ ను లాంచ్ చేయనున్నారు. గిరిజన సంఘాల నిరసన నేపథ్యంలో ఈ కార్యక్రమం జరిగే వేదిక వద్ద భారీగా పోలీసులు మోహరించారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

భారీ బడ్జెట్ తో తెరకెక్కిన ఈ కింగ్ డమ్ మూవీపై అంచనాలు భారీగా ఉన్నాయి. పాన్ ఇండియా స్థాయిలో రూపుదిద్దుకున్న ఈ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' అనే కొత్త టైటిల్ తో ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నారు. ఈ సినిమాకు తెలుగులో 'ఎన్టీఆర్', తమిళంలో 'సూర్య', హిందీలో ' రణ్ బీర్ కపూర్' వాయిస్ ఓవర్స్ ఇచ్చారు. ఈ సినిమా హిందీ డబ్బింగ్ వెర్షన్ ను ఏఏ ఫిల్మ్స్ డిస్ట్రిబ్యూట్ చేస్తుంది.

ఈ చిత్రంలో విజయ్ దేవరకొండ సరసన భాగ్యశ్రీ బోర్సే నటించింది. సత్యదేవ్ ప్రధాన పాత్రలో నటించారు. ఈ మూవీని సితార ఎంటర్టైన్మెంట్స్ – ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాలకాలపై ఎస్. నాగవంశీ, సాయి సౌజన్య నిర్మించారు. హై ఆక్టేన్ కమర్షియల్ ఎంటర్ టైనర్ గా తెరకెక్కించారు. జూలై 31న భారీ అంచనాలతో వస్తున్న ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఎలాంటి సందడి చేస్తుందో చూడాలి మరి.

# ఆధార్ లింక్ చేసిన బ్యాంక్ అకౌంట్లలో డబ్బు సేఫేనా అసలు నిజం ఇదే..




**హైదరాబాద్ పెన్ పవర్:** భారతదేశంలో కోట్ల మంది ప్రజలు తమ ఆధార్ కార్డులను బ్యాంక్ ఖాతాలకు లింక్ చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు గ్యాస్ సబ్సిడీ నుంచి వివిధ స్కీమ్స్ కింద డీబీటీ చెల్లింపులు నేరుగా చేసేందుకు ఆధార్–బ్యాంక్ ఖాతా లింకింగ్ తప్పనిసరిగా మార్చటమే దీనికి కారణం. అయితే ఈ క్రమంలో చాలా మందికి తమ డబ్బు సేఫ్టీ పై ఆందోళనలు పెరుగుతున్నాయి. ఆర్థిక మోసగాళ్లు దీనిని ఆయుధంగా మార్చుకుని తమ ఖాతాలు ఖాళీ చేస్తారనే భయాలు చాలా మందిని వెంటాడుతున్నాయి. ప్రజలకు ఉన్న భద్రతాపరమైన అనుమానాలపై ఆధార్ సంస్థ యూఐడీఏఐ స్పందించింది. ఆధార్ వివరాలను బ్యాంక్ ఖాతాకు లింక్ చేసినంత మాత్రాన అది వేరే వ్యక్తులకు మీ ఖాతాలోని డబ్బుకు యాక్సెస్ ఇవ్వదని పేర్కొంది. ఆధార్ ద్వారా ఏదైనా ఆర్థిక లావాదేవీని చేపట్టడం కుదరదని స్పష్టం చేసింది. ఆధార్ కేవలం ఇతర సేవల కోసం వెరిఫికేషన్ ఓటీపీ, బయోమెట్రిక్ సేవలను మాత్రమే అందిస్తుందని చెప్పింది. మీ ఆధార్ కార్డ్ నంబర్ వేరేవారికి తెలిసినంత మాత్రాన దాంతో మీ బ్యాంక్ ఖాతాల్లోని డబ్బు దొంగిలించటం కుదరదని యూఐడీఏఐ చెబుతోంది.ఆధార్ వ్యవస్థ తగిన రక్షణను కలిగి ఉంటుందని తెలిసిందే. ఆధార్ వ్యవస్థను సురక్షితంగా తయారు చేసినప్పటికీ, ప్రజలు తెలియకుండానే సున్నితమైన సమాచారాన్ని సమర్పిస్తే దుర్వినియోగం జరిగే అవకాశం ఉంది. స్కామర్లు కస్టమర్లకు కాల్ చేయడం ద్వారా లేదా జనరేట్ చేయబడిన లింక్‌లను పంపడం ద్వారా %ూ్రా%లు లేదా బ్యాంక్ పాస్‌వర్డ్‌లను నమోదు చేసేలా మోసగించవచ్చు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన లోపం వల్ల మాత్రమే ఇక్కడ స్కామ్స్ జరిగే అవకాశం ఉంది. ప్రజలు తమ యూఐడీఏఐ ఆధార్ బయోమెట్రిక్స్ ను లాకింగ్ చేసుకోవటం ద్వారా ఏదైనా లావాదేవీ కోసం మీ బయోమెట్రిక్ డేటాను దొంగరు వినియోగించటం కుదరదు.ఇతరులకు ఆధార్, పాన్ కార్డ్ వివరాలు, బ్యాంక్ ఓటీపీలు, సీవీవీ నంబర్లను అందించకుండా ఉండటం ద్వారా బ్యాంకులోని డబ్బును సేఫ్ గా ఉంచుకోవచ్చు. ఏదైనా ఆధార్ ఆధారిత లావాదేవీపై హెచ్చరికను స్వీకరించడానికి మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌ను మార్చుకోవటం ఉత్తమం. అలాగే మీ ప్రమేయం లేకుండా వినియోగం గురించి మీకు మెయిల్ లేదా ఎస్ఎమ్ఎస్ ద్వారా సమాచారం వస్తే వెంటనే దానిపై కంప్లయింట్ ఇవ్వటం మంచిది.

# కోబ్రాను కొరికి చంపిన ఏడాది బుడ్డోడు..బీహార్?లో వింత ఘటన



**హైదరాబాద్ పెన్ పవర్:** బీహార్‌లో వింత ఘటన.. సాధారణంగా పాము కరిస్తే మనుషులు చనిపోతారు.. కోబ్రాలాంటి విష నాగు పాములు కరిస్తే పెద్దవారే నిమిషాల్లో చనిపోతారు..కానీ ఇక్కడ అంతా రివర్స్..ఏడాదిన్నర వయస్సున్న చిన్నోడు కోబ్రా పామును లాలి పాప్ లా నమిలేశాడు..పాము స్పాట్ డెడ్.ఈ వింతైన,నమ్మశక్యం కాని సంఘటనకు సంబంధించి వివరాల్లోకి వెళితే.. అది బీహార్ లోని ఓ కుగ్రామం బెట్టియా. ఆ గ్రామానికి చెందిన ఏడాదిన్నర వయసున్న గోవింద అనే బాలుడు ఇంటి బయట ఆడుకుంటుండగా ఈ ఘటన జరిగింది.. స్థానికంగా గెహువాన్ అనే పిలువబడే కోబ్రా గోవింద దగ్గర రావాడంతో దాంతో ఆట లాడటం మొదలు పెట్టాడు..కోబ్రా బాలుడి చేతికి చుట్టుకోవడంతో విడిపించుకునే ప్రయత్నంలో దానిని నోట్లో పెట్టుకొని కొరికాడు.. ఇంకేముందు పాము అక్కడికక్కడే చనిపోయింది.. అయితే ఈఘటనలో బాలుడు గోవిందకు ఏమైందో తెలుసా..ఈ ఘటన తర్వాత బాలుడు గోవింద స్పృహతప్పి పడిపోయాడు.. బాలుడి తల్లిదండ్రులు, స్థానికులు చికిత్స కోసం అతన్ని సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి (PHC) తరలించారు.అక్కడ నుంచి అతన్ని మెరుగైన చికిత్స కోసం బెట్టియాలోని ప్రభుత్వ వైద్య కళాశాల ,ఆసుపత్రికి తరలించారు."గోవింద ఇంటి బయట ఆడుకుంటుండగా గెహువాన్ (కోబ్రాను స్థానిక పదం ) అతని దగ్గరకు వచ్చింది. ఆశ్చర్యకరంగా బాలుడు పామును నోట్లో పెట్టుకొని కొరికాడు. అది అక్కడికక్కమే మరణించింది " అని గోవింద తల్లిదండ్రులు, స్థానికులు చెప్పారు. GMCH వైద్యులు ఆ బాలుడు ఇప్పుడు కోలుకుంటున్నారని, అబ్జర్వేషన్ లో ఉంచామని చెప్పారు. అయితే ఇక్కడ అద్భుతం ఏంటంటే.. వైద్య పరీక్షలలో పిల్లవాడి శరీరంలో ఎలాంటి విషం లేదని తేలింది. ఈ వింతైన,మ్మశక్యం కాని సంఘటన స్థానికులను,డాక్టర్లను ఆశ్చర్యపరిచింది.చాలామంది దీనిని ఓ అద్భుతం అంటున్నారు. విషపూరిత పాముతో ఇంత ప్రమాదకరమైన ఎన్‌కౌంటర్ తర్వాత ఆ పిల్లవాడు ప్రాణాలతో బయటపడటం నిజంగా ఆశ్చర్యం. ఆ ప్రాంతంలో ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది.

# శృంగారంలో సుఖపెట్టడం లేదని భర్తను చంపేసింది



**హైదరాబాద్ పెన్ పవర్:** దేశ రాజధానిలో ఒక దారుణమైన ఘటన వెలుగుచూసింది. తన భర్తను హత్య చేసిన ఆరోపణలతో ఢిల్లీ పోలీసులు ఒక మహిళను అరెస్టు చేశారు. తొలుత ఇది ఆత్మహత్యగా భావించినప్పటికీ, విచారణలో భయంకరమైన నిజాలు బయటపడ్డాయి. ఈ ఘటన వివాహ బంధాల్లో భావోద్వేగ నియంత్రణ, కమ్యూనికేషన్ లోపాలు ఎంత ప్రమాదకరంగా మారొచ్చో మరోసారి స్పష్టం చేసింది.

**మొదట ఆత్మహత్యగా నటన**

నిందితురాలైన భార్య, తన భర్తను తీవ్ర గాయాలతో ఆసుపత్రికి తీసుకెళ్లింది. అతను తనను తానే గాయపరుచుకున్నాడని వైద్యులకు చెప్పింది. అయితే అతడి శరీరంపై ఉన్న గాయాలు స్వయంగా చేసుకున్నవిగా అనిపించకపోవడంతో వైద్యులకు అనుమానం కలిగింది. దీంతో పోలీసులు కేసును లోతుగా పరిశోధించడం ప్రారంభించారు.

**గూగుల్ సెర్చ్ హిస్టరీలో షాకింగ్ విషయాలు**

పోలీసులు ఆమె ఫోన్‌ను పరిశీలించగా, అక్కడ "హత్య చేయడం ఎలా?", "డిజిటల్ ఆధారాలు ఎలా మాయం చేయాలి?", "విష ప్రయోగం ఎలా చేయాలి?" వంటి శోధనలు కనిపించాయి. ఈ షాకింగ్ ఆధారాలతో పోలీసులు ఆమెను ప్రశ్నించగా, ఆమె హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలుస్తోంది.

**వివాహ జీవితం వల్ల తలెత్తిన అసంతృప్తి**

పోలీసుల సమాచారం మేరకు, ఆమె భర్తతో తన సంబంధం గత కొంతకాలంగా మానసికంగా, శారీరకంగా అసంతృప్తికరంగా మారిందని నిందితురాలు ఆరోపించింది. శృంగారంలో తనను ఏమాత్రం సుఖపెట్టడం లేదని భర్తతో గొడవ పెట్టుకుంటోంది. ఈ కారణంతోనే విడిపోయేందుకు లేదా కౌన్సిలింగ్‌కు వెళ్లే బదులు ఆమె హింసనే మార్గంగా ఎంచుకున్నట్లు వెల్లడించింది.

**భావోద్వేగాల అసహనం... దారుణానికి దారి**

ఈ ఘటన మనసులోని ఆవేశాలను, సెక్సువల్ అసంతృప్తిని విస్మరిస్తే అవి ఎంతటి తీవ్ర పరిణామాలకు దారి తీస్తాయో మరోసారి స్పష్టం చేసింది. వివాహ సంబంధాల్లో సమస్యలు తలెత్తినప్పుడు, అవి చిన్నవి కావొచ్చు కానీ నిర్లక్ష్యం చేస్తే వాటి ప్రభావం తీవ్రంగా ఉంటుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**మార్గదర్శనం అవసరం**

ఈ సందర్భంలో నిపుణులు చెబుతున్నది "వ్యక్తులు తమకు తామే తీర్పు చెప్పుకునే స్థితికి చేరకూడదు. ఒకరి బాధను మరొకరు అర్థం చేసుకోవాలి. కౌన్సిలింగ్, థెరపీ, లేదా అవసరమైతే శాంతియుతంగా విడిపోవడమే ఉత్తమ మార్గం."

**చట్టపరమైన విచారణ కొనసాగుతుంది**

ప్రస్తుతం నిందితురాలు పోలీసుల అదుపులో ఉంది. ఈ హత్య ప్లాన్ ప్రకారం జరిగిందా లేక అప్పటికప్పుడు తలెత్తిన గొడవల నేపథ్యంలో సంభవించిందా అనే కోణాలపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

ఈ ఘటన మనం భావోద్వేగాలను, సంబంధాలలో సమస్యలను ఎలా ఎదుర్కోవాలో లోతుగా ఆలోచించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తోంది. ఓపిక, స్పష్టతతో మాట్లాడటం, సహనంగా ఉండటం.. అవసరమైతే ప్రొఫెషనల్ సహాయం తీసుకోవడం తప్పనిసరి. ఒకరి జీవితాన్ని నాశనం చేయడం ఎప్పటికీ పరిష్కారం కాదు.

# రాజ్ భవన్ లోకి రాజు గారు.. ఆ భవనం విశేషాలు చాలా...



**హైదరాబాద్ పెన్ పవర్:** కేంద్ర మాజీ మంత్రి అశోక్ గజపతిరాజు గోవా గవర్నర్ గా నియమితులు అవ్వడంతో అక్కడి రాజ్ భవన్ ఒక్కసారిగా వార్తాల్లోకి వచ్చేసింది. దేశంలో ప్రతి రాష్ట్రానికి రాజ్ భవన్ ఉన్నప్పటికీ తెలుగు వారు.. ముఖ్యంగా విజయనగరం రాజుగా చిరపరిచితులైన అశోక్ గజపతిరాజుకు ఆతిథ్యం ఇస్తున్న రాజ నివాసం విశేషాలు తెలుసుకునేందుకు ఎక్కువ ఆసక్తి కనిపిస్తోంది. గతంలో చాలా మంది తెలుగు ప్రముఖులు గవర్నర్లుగా పనిచేశారు. ఇప్పుడు పనిచేస్తున్నారు. కానీ, విజయనగర రాజ వంశానికి చెందిన అశోక్ గజపతిరాజు ఒక కోటను వదిలి మరో కోటలో అడుగు పెట్టడంతో ఈ చర్చ ఎక్కువగా జరుగుతోంది.

**1540లో నిర్మాణం**

శనివారం గోవా గవర్నర్ గా అశోక్ గజపతిరాజు ప్రమాణస్వీకారం చేశారు. అనంతరం గవర్నర్ అధికారిక నివాసమైన గోవా రాజ్ భవన్ లోకి అడుగుపెట్టారు. 88 ఎకరాల పెద్ద స్థలంలో నిర్మించిన ఆ అపురూప కట్టడం దేశంలో విలాసవంతమైన రాజభవనుల్లో ఒకటిగా చెబుతారు. ఈ ప్యాలెస్ కు ఎంతో చారిత్రక నేపథ్యం ఉంది. పోర్చుగీసు వాళ్లు గోవాను పాలించిన సమయంలో 1540లో ఈ కోటను నిర్మించారు. ఈ భవనాన్ని 'కాబో రాజ్ నివాస్'గా పిలిచేవారు.

**రెండు నదుల మధ్యన..**

పోర్చుగీసు పాలనలో ఈ కోటను 'పలాసియో డో కాబో' అని పిలిచేవారు, వాళ్ల గవర్నర్ జనరల్స్ ఇక్కడే నివసించేవారు. గోవాకు స్వాతంత్ర్యం వచ్చాక, ఇది 'కాబో రాజ్ నివాస్'గా మారింది. గోవాలో ఇది చాలా పాత, ముఖ్యమైన భవనాల్లో ఒకటిగా ప్రసిద్ధి చెందింది. అరేబియా సముద్రంలోకి వెళ్లినట్లు ఉండే ఓ కొండ చివరన ఈ ప్యాలెస్ ను నిర్మించారు. మాండవి, జువారీ నదులు సముద్రంలో కలిసే చోట నిర్మించిన ఈ భారీ భవనం చూసేందుకు చాలా అందంగా ఉంటుంది. మొదట నదుల ద్వారా వచ్చే ఓడలను పర్యవేక్షించడానికి, రక్షించడానికి దీన్ని ఒక కోటగా కట్టారు. ఇక్కడ నుండి మాండవి బే, అగువాద కోట, మోర్ముగావ్ నౌకాశ్రయం చాలా అందంగా కనిపిస్తాయి.

**రెండు అంతస్తుల భవనం..**

రెండు అంతస్తుల ఈ భవనం కింది అంతస్తులో గవర్నర్ కార్యాలయం, ఆయన నివాసం, కొన్ని అతిథి గదులు ఉంటాయి. పై అంతస్తులో పెద్ద దర్బార్ హాల్, సమావేశాలకు ఉపయోగించే హాళ్లు, విందులకు వాడే హాళ్లు ఉన్నాయి. ప్యాలెస్ లోపల అనేక పురాతన వస్తువులు ఉన్నాయి. బోహేమియన్ షాన్డిలియర్‌లు, చైనా పింగాణీ వస్తువులు, వెండి వస్తువులు, చెక్క ఫర్నిచర్ ఉన్నట్లు చెబుతున్నారు. ఇక హిందూ దేవతలు, దేవాలయాల బొమ్మలతో చెక్కిన కుర్చీలు హిందువులు, క్రైస్తవుల మధ్య ఉన్న స్నేహానికి ప్రతిబింబంగా చెబుతారు. పోర్చుగీసు చిహ్నాలున్న 300 ఏళ్ల నాటి ఐదు పొడవైన క్యాంటోనీస్ వాజులు, రెండు పెద్ద క్యాంటోనీస్ గిన్నెలు ఇక్కడ ప్రత్యేక ఆకర్షణలు.

# చైనా జల దురాక్రమణ: బ్రహ్మపుత్రపై భారత్‌కు పెను ప్రమాదం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఆర్థిక, సాంకేతిక రంగాల్లో ప్రపంచంలోనే రెండో అతిపెద్ద శక్తిగా చైనా వేగంగా ఎదుగుతోంది. అయితే ఈ ఎదుగుదలకు చైనా అనుసరిస్తున్న విధానాలు మాత్రం అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. ముఖ్యంగా తన పొరుగు దేశాలను, ప్రత్యేకించి ఆసియాలో తనకు పోటీగా ఉన్న భారత్‌ను అణగదొక్కేందుకు చైనా రకరకాల కుటిల ప్రణాళికలు రచిస్తోందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా బ్రహ్మపుత్ర నదిపై చైనా నిర్మిస్తున్న భారీ ఆనకట్ట భారత్‌కు పెను ప్రమాదంగా మారింది.

**బ్రహ్మపుత్ర నదిపై భారీ డ్యాం: భారత్‌కు సవాలు**

చైనా తాజాగా టిబెట్ ప్రాంతంలో బ్రహ్మపుత్ర నదిపై ప్రపంచంలోనే అతిపెద్ద హైడ్రోఎలక్ట్రిక్ డ్యాం నిర్మాణాన్ని చేపట్టింది. ఐదు దశల్లో నిర్మితమవుతున్న ఈ డ్యాం ద్వారా ప్రపంచంలోనే అత్యధిక జలవిద్యుత్‌ను ఉత్పత్తి చేయాలని చైనా లక్ష్యంగా పెట్టుకుంది. అయితే, ఇది కేవలం విద్యుత్ ఉత్పత్తికి మాత్రమే పరిమితం కాదని, భౌగోళికంగా, రాజకీయంగా, భద్రతా పరంగా భారత్‌కు తీవ్రమైన సవాలుగా మారుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**భారత్‌కు భౌగోళిక ప్రమాదాలు**

బ్రహ్మపుత్ర నది ఎగువ భాగంపై చైనాకు ఆధిపత్యం ఉంది. నది క్యాచ్‌మెంట్ ఏరియాలో చైనాకు 34 శాతం, భారత్‌కు 39 శాతం వాటా ఉన్నప్పటికీ, ఎగువ దేశంగా ఉన్న చైనా లోయర్ రైపేరియన్‌గా ఉన్న భారత్‌పై పూర్తి నియంత్రణ సాధించగలదు. ఈ డ్యాం వల్ల అరుణాచల్ ప్రదేశ్, అస్సాం వంటి రాష్ట్రాలు వర్షాకాలంలో భారీ వరదల బారిన పడే అవకాశం ఉంది. మరోవైపు, వేసవిలో నీటి కొరత, పంట నష్టం, తాగునీటి సమస్యలు తలెత్తే ప్రమాదం ఉంది. అంతేకాక, హిమాలయాల్లో ఇలాంటి భారీ నిర్మాణాలు భూకంపాలకు దారితీస్తాయని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారు. ఒకవేళ డ్యాం ధ్వంసమైతే, తూర్పు భారతదేశానికి తీరని నష్టం తప్పదని భౌగోళిక నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**అంతర్జాతీయ ఒప్పందం లేకపోవడం ప్రధాన సమస్య**

చైనా, భారత్ మధ్య ఇప్పటివరకు నీటి పంపిణీపై ఎలాంటి అధికారిక ఒప్పందం లేదు. ఐక్యరాజ్య సమితి 1997లో రూపొందించిన ఇంటర్నేషనల్ వాటర్ కోర్సెస్ కన్వెన్షన్పై చైనా సంతకం చేయకపోవడం ప్రధాన సమస్యగా మారింది. ఇది చైనాకు బ్రహ్మపుత్ర నదిపై నియంత్రణను పూర్తి స్వేచ్ఛతో వినియోగించుకునే అవకాశం కల్పిస్తోంది. దీనితో భారత్ ఏమీ చేయలేని స్థితిలో పడిపోయిందని విశ్లేషకులు పేర్కొంటున్నారు.

**చైనా అసలైన లక్ష్యం ఏమిటి?**

జలవిద్యుత్ ఉత్పత్తికి తోడుగా బ్రహ్మపుత్ర నీటిని ఉత్తర చైనాలోకి మళ్లించేందుకు చైనా యోచిస్తోంది. ఇది తక్కువ వర్షపాతం కలిగిన ప్రాంతాల్లో నీటి అవసరాలు తీర్చడమే కాక, పారిశ్రామిక విస్తరణకు కూడా తోడ్పడుతుంది. అయితే, ఇది బహుశా భారత్‌ను నీటి కొరతతో అణగదొక్కే పక్కా వ్యూహంగా కూడా ఉండవచ్చునని నిపుణులు అనుమానిస్తున్నారు.

**పరిష్కారం ఏంటి?**

ఇలాంటి పరిణామాల నేపథ్యంలో భారత్, చైనా మధ్య బ్రహ్మపుత్ర నీటి వనరులపై అధికారిక ఒప్పందం అవసరం. అందులో నీటి విడుదల నియమాలు, ప్రమాద నివారణ చర్యలు, నష్ట బాధ్యత అంశాలను స్పష్టంగా పేర్కొనాలి. సరైన చర్చలు లేకపోతే, ఇప్పటికే ఉన్న సరిహద్దు వివాదాల మధ్య ఈ జలసమస్య మరింత ఉద్రిక్తతకు దారితీయవచ్చు. ఈ పరిస్థితుల్లో భారత్‌కు జలయుద్ధం తప్పదు అనే భయాలు వ్యక్తమవుతున్నాయి. చైనా చేపట్టిన ఈ డ్యాం నిర్మాణం కేవలం ఓ ఇంజినీరింగ్ ప్రాజెక్ట్‌గా చూడదగినది కాదు. ఇది భారత భద్రత, ఆర్థిక వ్యవస్థ, ప్రజల జీవన విధానంపై ప్రభావం చూపగల రాజకీయ ఆయుధం. భారత్ తక్షణమే డిప్లొమాటిక్ స్థాయిలో చర్చలు ప్రారంభించి, చైనాతో సరైన ఒప్పందాలు చేసుకోవాలి. లేకపోతే, భవిష్యత్‌లో మనకు నీటిపై యుద్ధం తప్పదన్న దుస్థితి ఎదురవచ్చు.

# స్టోక్స్ సెంచరీ... తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లండ్ 669 ఆలౌట్... టీమిండియా ముందు అగ్నిపరీక్ష

## ఓల్డ్ ట్రాఫర్డ్ లో భారత్-ఇంగ్లండ్ నాలుగో టెస్టు

## పరుగుల పండుగ చేసుకున్న ఇంగ్లండ్ బ్యాటర్లు

## మొన్న రూట్ సెంచరీ... నిన్న స్టోక్స్ సెంచరీ

## తేలిపోయిన భారత బౌలర్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** మాంచెస్టర్‌లోని ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫర్డ్ స్టేడియంలో జరుగుతున్న నాలుగో టెస్టులో ఆతిథ్య ఇంగ్లండ్ పట్టు బిగించింది. ఇంగ్లండ్ 669 పరుగుల భారీ స్కోరు వద్ద తొలి ఇన్నింగ్స్ ను ముగించింది. తద్వారా కీలకమైన 311 పరుగుల తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం సాధించింది. భారత్ తొలి ఇన్నింగ్స్ లో 358 పరుగులకే ఆలౌట్ అయిన సంగతి తెలిసిందే. ఇంగ్లండ్ తొలి ఇన్నింగ్స్ హైలైట్స్: తొలి ఇన్నింగ్స్ లో ఇంగ్లండ్ బ్యాటర్లు పరుగుల సునామీ సృష్టించారు. జాక్ క్రాలీ (84), బెన్ డకెట్ (94) అద్భుతమైన ఆరంభాన్ని ఇచ్చారు. ఆ తర్వాత ఓలీ పోప్ (71) కూడా రాణించాడు. మూడో రోజు ఆటలో జో రూట్ (150) సెంచరీ హైలైట్ కాగా, నాలుగో రోజు ఆటలో కెప్టెన్ బెన్ స్టోక్స్ (141) సెంచరీ మెరుపులు అందరినీ అలరించాయి. చివర్లో బ్రైడెన్ కార్స్ కూడా దూకుడుగా ఆడడంతో ఇంగ్లండ్ స్కోరుబోర్డు పరుగులు పెట్టింది. కార్స్ 54 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సులతో 47 పరుగులు చేశాడు. ఇంగ్లండ్ బ్యాటర్ల విజృంభణ ముందు భారత బౌలర్లు తేలిపోయారు. బుమ్రా, సిరాజ్ వంటి సీనియర్ బౌలర్లు ఏమాత్రం ప్రభావం చూపలేకపోగా, శార్దూల్ ఠాకూర్ ఒక్క వికెట్టు కూడా తీయలేకపోయాడు. భారత బౌలర్లలో రవీంద్ర జడేజా 4 వికెట్లు తీయగా, జస్ప్రీత్ బుమ్రా, వాషింగ్టన్ సుందర్ చెరో 2 వికెట్లు పడగొట్టారు. అన్షుల్ కంబోజ్, మహ్మద్ సిరాజ్ చెరో వికెట్ తీసుకున్నారు. ప్రస్తుతం ఇంగ్లండ్ 311 పరుగుల భారీ ఆధిక్యంలో ఉండటంతో, భారత్ ఈ మ్యాచ్‌లో నిలబడాలంటే అద్భుతాలు చేయాల్సి ఉంటుంది.

# మాంచెస్టర్ టెస్టులో విఫలం.. తొలిసారి బుమ్రా ఖాతాలో చెత్త రికార్డ్

**హైదరాబాద్ పెన్ పవర్:** టీమిండియా స్టార్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రా ఇంగ్లాండ్ తో మాంచెస్టర్ వేదికగా జరుగుతున్న నాలుగో టెస్టులో పెద్దగా ప్రభావం చూపలేకపోతున్నారు. 33 ఓవర్లు వేసిన రెండు వికెట్లు మాత్రమే పడగొట్టాడు. వీటిలో ఒక్కటి కూడా టాపార్డర్ వికెట్ లేదు. బుమ్రా విఫలం కావడంతో ఇంగ్లాండ్ తొలి ఇన్నింగ్స్ లో భారీ ఆధిక్యం దిశగా దూసుకెళుతోంది. ఈ మ్యాచ్ లో 33 ఓవర్లలో 112 పరుగులు సమర్పించుకున్న బుమ్రా ఒక చెత్త రికార్డును తన ఖాతాలో వేసుకున్నాడు.తన టెస్ట్ క్రికెట్ కెరీర్ లో తొలిసారి 100 పరుగులు పైగా ఇచ్చాడు. ఇప్పటివరకు టెస్ట్ కెరీర్ లో 47 టెస్టులాడిన బుమ్రా.. 100కి పైగా పరుగులివ్వడం ఇదే తొలిసారి.



ఈ మ్యాచ్ లో బుమ్రా ఒక్క బంతికి కూడా 140 కి.మీ వేగంతో విసరలేకపోయాడు. పని భారం కారణంగా ఇంగ్లాండ్ తో జరుగుతున్న 5 మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో మూడు టెస్ట్ మ్యాచ్ లే ఆడతానని చెప్పిన బుమ్రా.. చివరి టెస్ట్ ఆడతాడో లేదో చూడాలి.బుమ్రాతో పాటు మిగిలిన బౌలర్లు కూడా విఫలం కావడంతో ప్రస్తుతం ఇంగ్లాండ్ ఆధిక్యం 290 పరుగులకు చేరింది. నాలుగో రోజు స్టోక్స్ సెంచరీ చేయడంతో ఇంగ్లాండ్ వేగంగా పరుగులు రాబట్టింది. ఈ క్రమంలో ఇంగ్లాండ్ ఆధిక్యం 300 కు చేరడం ఖాయంగా మారింది.

ఓవరాల్ గా 33 ఓవర్లలో 112 పరుగులు ఇచ్చి జెమీ స్మిత్, డాసన్ వికెట్లు తీసుకున్నాడు. నాలుగో రోజు ఉదయం డాసన్ వికెట్ తీసి టీమిండియాకు బ్రేక్ ఇచ్చాడు. ఈ సిరీస్ లో ఆడిన రెండు టెస్టుల్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన బుమ్రా.. నాలుగో టెస్టులో వికెట్లు తీయడంలో విఫలమయ్యాడు. దీనికి తోడు ఈ పేసర్ బౌలింగ్ ను ఇంగ్లాండ్ బ్యాటర్లు అలవోకగా ఆడేశారు. ప్రస్తుతం క్రీజ్ లో స్టోక్స్ (134), కార్స్ (37) ఉన్నారు. ఓవర్ నైట్ బ్యాటర్ డాసన్ 26 పరుగులు చేసి బుమ్రా బౌలింగ్ లో ఔటయ్యాడు. భారత బౌలర్లలో సుందర్, జడేజా, బుమ్రా తలో రెండు వికెట్లు తీసుకున్నారు. కంబోజ్,సిరాజ్ లకు ఒక వికెట్ దక్కింది.

# సెప్టెంబర్ 9 నుంచి ఆసియా కప్.. ACC ఛైర్మన్ నుంచి అధికారిక ప్రకటన

**హైదరాబాద్ పెన్ పవర్:**ఆసియా కప్ 2025పై సస్పెన్స్ వీడింది. సెప్టెంబర్ 9 నుండి 28 వరకు ఆసియా కప్ 2025 జరుగుతుంది. ఈ విషయాన్ని శనివారం (జూలై 26) ఆసియా క్రికెట్ కౌన్సిల్ ) అధ్యక్షుడు మొహ్సిన్ నఖ్వీ అధికారికంగా ప్రకటించాడు. మరోసారి హైబ్రిడ్ మోడల్‌లో ఆసియా కప్ జరుగుతుందని కన్ఫర్మ్ చేసింది. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ ఈ టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇవ్వనుంది. జూలై 24న ఢాకాలో జరిగిన ఆసియా క్రికెట్ కౌన్సిల్ సమావేశం తర్వాత ఈ ప్రకటన వెలువడింది. ఈ టోర్నమెంట్ టీ20 ఫార్మాట్‌లో జరుగుతుంది. 2026లో భారత్, శ్రీలంక వేదికగా టీ20 వరల్డ్ కప్ జరుగుతుండడంతో ఈ టోర్నీని టీ20 ఫార్మాట్ లో నిర్వహించనున్నారు. కేవలం డేట్స్ మాత్రమే ప్రకటించబడ్డాయి. టోర్నమెంట్ షెడ్యూల్ త్వరలో రిలీజ్ చేయనున్నారు. "యూఏఈలో ACC మెన్స్ ఆసియా కప్ 2025 తేదీలను ధృవీకరించినందుకు నేను సంతోషంగా ఉన్నాను. ప్రతిష్ఠాత్మక టోర్నమెంట్ సెప్టెంబర్ 9 నుండి 28 వరకు జరుగుతుంది. అద్భుతమైన క్రికెట్ కోసం మేము ఎదురుచూస్తున్నాము. షెడ్యూల్ చేయబడిన వివరాలు త్వరలో వెలువడతాయి". అని ఆసియా క్రికెట్ కౌన్సిల్ చీఫ్ నఖ్వీ శనివారం (జూలై 26) సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు.






ఈ ఎడిషన్‌లో మొత్తం ఎనిమిది జట్లు ఆడబోతున్నాయి. ఇండియా, పాకిస్తాన్, శ్రీలంక, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, యూఏఈ, హాంకాంగ్, ఒమన్ జట్లు ఈ మెగా టోర్నీలో సత్తా చాటేందుకు సిద్ధంగా ఉన్నాయి. షెడ్యూల్ ప్రకారం మొత్తం 19 మ్యాచ్‌లు జరగనున్నాయి. ఇండియా , పాకిస్తాన్ ఒకే గ్రూప్‌లో ఉండేలా ప్లాన్ చేస్తున్నారు. ఈ రెండు జట్ల మధ్య మూడు మ్యాచ్ లు జరిగే అవకాశం కలిగించేందుకు ఈ విధంగా ఏర్పాట్లు చేస్తున్నట్టు సమాచారం. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ లన్నీ తటస్థ వేదికైన యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (%ఖాాజు%)లో జరగనున్నట్టు తెలుస్తుంది.



ప్రియా నీలిరంగు చీరలో మెరిసిపోయింది, చక్కదనం ఎప్పుడూ స్టైల్‌గా పోదు

# బ్లాక్ డ్రెస్‌లో మీనాక్షి చౌదరి అందాల మాయ



గ్లామరస్ లుక్‌లు ఆమెకు కొత్తకాదు కానీ, ఈసారి మాత్రం మీనాక్షి చౌదరి చూపిన అటిట్యూడ్ చూస్తే ఏవరికైనా వావ్ అనిపించకమానదు. బ్లాక్ షైనీ డ్రెస్‌లో ఆమె చేసిన ఫోటోషూట్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది.

కాస్త బోల్డ్‌గా కనిపించిన మీనాక్షి స్టైలింగ్‌లోని ఫినిషింగ్, హేర్ డూ, మేకప్ అన్నీ కూడా పర్ఫెక్ట్ అని నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఫ్రెంచ్ మ్యూజిక్‌కి స్టయిలిష్‌గా పోజులిచ్చిన ఈ ఫోటోలు యువతను ఆకర్షిస్తున్నాయి.

మెడ దగ్గర నుండి స్లీవ్‌కు లూప్ లా డిజైన్ చేసిన డ్రెస్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రత్యేకంగా చెప్పాల్సిన విషయం ఏంటంటే, ఆమె కళ్ల లుక్స్. కెమెరాకి ఆమె ఇచ్చిన లుక్స్‌లో కనిపించిన కాన్ఫిడెన్స్, ఫెమినిన్ గ్రేస్ అన్నీ కలిసి ఫోటోషూట్‌ను లెవెల్ మీదకు తీసుకెళ్లాయి. అందుకే ఈ ఫోటోలు ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి. సినీ సెలబ్రిటీలు కూడా కామెంట్స్ చేస్తూ మీనాక్షికి ఫుల్ మార్కులు వేస్తున్నారు.కేవలం ఫోటోలు మాత్రమే కాదు, మీనాక్షి చౌదరి కెరీర్ కూడా ఇంప్రెసివ్‌గా కొనసాగుతోంది. మిస్ ఇండియా రన్నరప్‌గా గుర్తింపు పొందిన ఆమె, తన సినీ ప్రస్థానాన్ని 'ఇచట వాహనములు నిలుపరాదు' అనే చిత్రంతో ప్రారంభించారు. ఆ తరువాత 'ఖిలాడి', 'హిట్ 2', 'గుంటూరు కారం' వంటి సినిమాల్లో గ్లామరస్ పాత్రలతో ఆకట్టుకున్నారు. ఆమెకి త్వరలో విడుదల కాబోయే సినిమాలు కూడా ఓ కీలకమైన మైలురాయిగా మారే అవకాశాలు కనిపిస్తున్నాయి.ఇప్పటికే లక్కీ భాస్కర్, సంక్రాంతికి వస్తున్నాం సినిమాలు అమ్మడికి మంచి విజయాన్ని ఇచ్చాయి. గ్లామర్‌తో పాటు పెర్ఫార్మెన్స్ పరంగా కూడా మెప్పించే రోల్స్ కోసం ప్రయత్నిస్తున్న ఆమెకు ఇది కచ్చితంగా ప్లస్ అవుతుంది. ఈ తరహా ఫోటోషూట్లు ఆమెకు యూత్‌లో క్రేజ్ పెంచడమే కాకుండా, దర్శకుల దృష్టిని కూడా ఆకర్షిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు.



వైష్ణవి చైతన్య ఆమె ధరించే ప్రతి చీరను నిజంగానే రాక్ చేస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, Published at D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Printed by GANTYADA APPARAO, Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS, D.NO: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Ongole, Prakasam District -523001,Andhrapradesh. Editor: G.APPARAO, (Responsible for selection of news under the PRB Act ) RNI : APTEL/2014/58046 e-mail:penpower9@gmail.com